జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 24 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 289 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బంగ్లాదేశ్‌లో అల్లర్లు.. హిందువుల ఊచకోత

**బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పి ఆందోళన**

న్యూఢిల్లీ,డిసెంబర్23(ప్రజాజ్యోతి): బంగాలో అల్లర్లు, హిందువలుపై ఊచకోతలకు నిరసనగా విహెచ్‌పి ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారంనాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ

మిగతా1 2లో..

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

**మద్యం తాగా డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా**
**అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జన్నార్**

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్

మిగతా 2లో..

# అక్రమ వసలదారులకు ట్రంప్ గాలం

**స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా**

**విమాన ప్రయాణం కూడా ఉచితమే**

వాషింగ్టన్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది. డీహెచ్‌ఎస్ ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి 19లక్షల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడిపోయారని సమాచారం. వీరిలో కొన్ని వేల మంది సీబీపీ హోమ్ యాప్‌ను వినియోగించు కున్నట్లు తెలిసింది. ట్రంప్ రెండోసారి అధికారం

మిగతా 12లో..

## హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులు

**ఉద్యోగుల జీతాల ఆధారంగా ప్రాధాన్యం**

**ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్**

వాషింగ్టన్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులకు అమెరికా ఇప్పటికే సిద్ధమైంది. దీనికి సంబంధించి

మిగతా 12లో..



# కార్యదర్శుల పనితీరుపై నేనే సమీక్షిస్తా

**ప్రతి 3 నెలలకోసారి సమావేశమౌతా**

- సమన్వయం కోసం మెకానిజం ఉండాలి
- కార్యాచరణ అమలుకు సహకారమివ్వండి
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- పలు విభాగాల కార్యదర్శులతో భేటీ

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): సచివాలయంలోని అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్ (ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) సమీక్షిస్తారని తెలిపారు. ప్రతి నెల కార్యదర్శులు సీఎస్ కు రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై స్వయంగా తానే సమీక్షిస్తానని సీఎం చెప్పారు. అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని, అభివృద్ధి విషయంలో సమన్వయం కోసం మెకానిజం

మిగతా 12లో..



## రాష్ట్రంలో సర్ ప్రక్రియ వేగవంతం

**మూడో దశలో తెలంగాణలో సర్వే**

**83.04 లక్షల కుటుంబాల వారీగా సర్వే**




హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): తెలంగాణలో త్వరలోనే ఎస్ఐఆర్ సర్వే నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తెలిపిన రెండు రోజుల్లోనే సర్వేకు కావాల్సిన ముందస్తు ఏర్పాట్ల ప్రక్రియ రాష్ట్రంలో వేగంగా కొనసాగుతోంది. మూడో దశలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేయడంతో

మిగతా 12లో..

## బంగారం వెండి ధరలు మరింత దూకుడు

**భారీగా పెరిగిన ధరలు**

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): పసిడి ధరల పరుగు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. రోజురోజుకూ పెరగడమే తప్ప తగ్గడం జరగడం లేదు. దేశీయంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒక్కరోజులోనే రూ.2,650 మేర పెరిగి రూ.1,40,850కు చేరింది. సోమవారం 99.9 స్వచ్ఛత కలిగిన పసిడి రూ.1,38,200గా ఉంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల ధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900 పెరిగింది. 2024 డిసెంబర్ 31న 10 గ్రాముల పసిడి రూ.78,950గా ఉండగా.. నేడు 78 శాతం పెరిగి రూ.1.50 లక్షల దిశగా దూసుకెళ్తోంది.

మిగతా 2లో..



## కేటీఆర్, హరీష్‌లకు నోటీసులంటూ లీకులు

**లీకు వీరుడు రేవంత్ అంటూ జగదీశ్ రెడ్డి విమర్శలు**

నల్లగొండ,డిసెంబర్23(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, సీనియర్ నేత హరీష్ రావుకు నోటీసులు ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి లీకులు ఇవ్వడంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇస్తామని రేవంత్ రెడ్డి లీకు ఇచ్చిందని

మిగతా 12లో..

## ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్

**4న సమావేశం ఏర్పాటు: కవిత**

యాదాద్రిభువనగిరి, డిసెంబర్23(ప్రజాజ్యోతి): జనవరి 4న ఎనిమిది జిల్లాల్లోని ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. బీబీ నగర్ లోని ఎయిమ్స్ ను ఆమె సందర్శించారు. అనతంరం కవిత మాట్లా డుతూ.. రైతులను జైలును

మిగతా 12లో..

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

**నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం**

- ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం
- కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం
- సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్
- ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు
- కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన
- చెక్‌డ్యామ్‌లను కూల్చేస్తున్న ఇసుక మాఫియా
- ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం
- నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో కేటీఆర్





నల్లగొండ,డిసెంబర్23(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు

మిగతా 2లో..

## రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్

**రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తుల గుర్తింపు**

హైదరాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు,

మిగతా 2లో..



# సంపాదకీయం

## పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవువతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామితో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రరమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

మొదటిపేజీ తరువాయి..

సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు.

ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేరయ్యి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్దాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖరీ) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. సాగునీటి అంశంపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు. ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజా ధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. భూగర్భ జలాలు పెరగాలని మేం చెక్ డ్యామ్‌లు కడితే.. వాటిని కూల్చివేసి రైతుల పొలాలను ఎడారిగా మారుస్తున్నారని మండిపడ్డారు. మీ ఇసుక కాంట్రాక్టర్ల లాభాల కోసం తెలంగాణ రైతాంగం బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ, ఉన్న ఆస్తులను కూల్చడంలో మీరు సిద్ధహస్తులని విమర్శించారు. తెలంగాణ ఆస్తులపై బాంబులు వేస్తున్న మాఫియా వెనుక ఉన్న అసలు దొంగలను బయటపెట్టండని డిమాండ్ చేశారు. రాజేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు పీపుల్స్ ఎంక్వైరీ కమిషన్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బాంబుల సెగ మీ కుర్చీ దాకా రావడం ఖాయమని హెచ్చరించారు.



## యూరియా కోసం యాప్ ద్వారా బుకింగ్

నిజామాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల బుకింగ్ యాప్‌ను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారులకు కలెక్టర్ సూచించారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని రైతులందరూ ఈ యాప్‌ను వినియోగించాలని, ఎలాంటి సందేహాలున్నా సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎరువుల కోసం గంటల తరబడి లైన్లలో నిలబడకుండా.. సులభంగా, పారదర్శకంగా అవసరమైన ఎరువులు అందేలా ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ తీసుకొచ్చింది. రైతులు ఇంటి దగ్గరే ఉండే ఆయా సీజన్లకు అవసరమైన ఎరువులను యాప్‌లో బుకింగ్ చేసుకొని సులభంగా పొందవచ్చు. జిల్లాలో ఇది అమల్లోకి రావడంతో ఎలా బుకింగ్ చేయాలి అన్న అంశాలపై రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం వ్యవసాయ అధికారులు గ్రామాల్లో సమావేశాలు పెట్టి అవగాహన రైతులకు కల్పిస్తున్నారు. రైతు వేదికలు, పంచాయతీ భవనాలు, సొసైటీలు, గ్రామ కూడళ్లలో సమావేశాలు పెట్టి .. యాప్ గురించి సులభంగా అర్థమయ్యేలా వివరిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా వరి, మక్క, సోయా, పత్తి, చెరకు, కంది,పెసర, మినప పంటలు సాగు చేస్తుంటారు. ఈ పంటల సాగుకు విరివిగా ఎరువులు అవసరమవుతాయి. ప్రధానంగా యూరియా వినియోగంఎక్కువ. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో సొసైటీలు, డీలర్ల వద్ద రైతులు ఎరువుల కోసం క్యూ కట్టవలసివస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో రైతులు గంటల తరబడి లైన్లలో నిల్చోవలసివచ్చింది. కొన్ని చోట్ల లైన్లలో చెప్పులు, రాళ్లు పెట్టి ఎదురుచూసినా కొందరికి యూరియా దొరకలేదన్న ప్రచారం జరిగింది. రైతులు ఒక్కసారిగా సొసైటీలు, షాపుల ధ్గరకు రావడం, కొరత రానుందన్న ప్రచారంతో అవసరానికి మించి యూరియి బస్తాలు కొని దాచుకోవాలని ఆశించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఎరువుల బుకింగ్ యాప్ తీసుకొచ్చింది. దీని వల్ల రైతులకు అవసరాలకు తగినంత యూరియా అందనుంది. యూరియా పక్కదారి పట్టే అవకాశం కూడా ఉండదు. రైతులు తమ పట్టాదారు పాసుబుక్ నంబర్, భూమి వివరాలు, పంటల సాగు వివరాలు ఎంట్రీ చేసుకోవాలి. ఆ తర్వాత తమకు అవసరమైన యూరియా బుకింగ్ చేసుకొవచ్చు. భూ విస్తీర్ణం బట్టి రైతులకు యూరియా కేటాయింపు ఉంటుంది.

## రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్


మొదటిపేజీ తరువాయి..

నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.



# బంగారం వెండి ధరలు మరింత దూకుడు

మొదటిపేజీ తరువాయి..



మరోవైపు వెండి కూడా సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. దిల్లీలో కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.2,750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలో వెండి దాదాపు రూ.1,27,550 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి కిలో వెండి ధర రూ.89,700గా ఉంది. అంటే దాదాపు 142.2 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 4,500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదే స్థాయిలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి సైతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు తొలిసారి 70 డాలర్ల మార్కు దాటింది.వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. దీనికి భౌగోళిక అనిశ్చితులు కూడా తోడయ్యాయని పేర్కొన్నారు. అమెరికా మూడో త్రైమాసికానికి సంబంధించి వెలువడే రెండో అంచనాలపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉందని అనలిస్టులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక పరిస్థితిపై అంచనాలతో పాటు, ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్ నిర్ణయాలపై ఇది ప్రభావం చూపుతుందని పేర్కొంటున్నారు.

## బంగ్లాదేశ్‌లో అల్లర్లు.. హిందువుల ఊచకోత

మొదటిపేజీ తరువాయి..

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బంగ్లా హైకమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శకులు బారికేడ్లను నెట్టుకుని లోపలకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఢాకాలో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్‌లోని మయమన్ సింగ్ జిల్లాలో గత వారం దీపు చంద్ర దాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దుండగులు గతవారంలో దారుణంగా కొట్టిచంపారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై పడేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి. దీపు చంద్రదాస్ దారుణ హత్యతో ప్రమేయమున్న 12 మందిని బంగ్లా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

బంగ్లాదేశ్‌లో గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన షరీఫ్ ఒస్మాన్ హాదీపై గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కాల్పులు జరపడం, సింగపూర్‌లో చికిత్స పొందుతూ అతను కన్నుమూయడంతో దేశ వ్యాప్తంగా హింసాకాండ చెలరేగింది. దీనికి కొనసాగింపుగా నేషనల్ సిటిజన్ పార్టీ యువనేత మొతలేబ్ సిక్దార్‌పై సోమవారంనాడు గుర్తుతెలియని సాయుధుడు కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో అతని తల ఎడమ వైపు తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో సిక్దార్ చికిత్స పొందుతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷-లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు



మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు సీపీ సజ్జనార్. శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యాజమాన్యాలదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతకు 15 షీ టీమ్స్ మఫ్టీలో నిఘా ఉంటాయని వివరించారు. 2026 వేడుకలు తీపి జ్ఞాపకాలుగా మిగలాలని సీపీ సజ్జనార్ సూచించారు.

**LOSS OF PASSPORT**

I, **AGARWAL YASH S/O AGARWAL SANJAY** age 23 Years R/O H.No. 4-3-61/8/1 Bhuktapur Hammedpura, Adilabad 504001 Lost my original Passport No. V8188430 Issued on 25-02-2022 during travel on 06-12-2025 from home (Bhuktapur) to old bus stand for taking x-rox copies. If anybody found my said passport, please contact me on 9440125451.

DECLARANT.
AGARWAL YASH
S/O AGARWAL SANJAY

## పాత ఎల్లాపూర్ సర్పంచ్‌ను సన్మానించిన బిలీవర్స్ చర్చ్ పాస్టర్, సభ్యులు



**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామ నూతన సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ని ఖానాపూర్ కడెం మండలం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రశాంత్ అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారుఈ కార్యక్రమంలో బిలీవర్స్ చర్చ్ అధ్యక్షులు ప్రశాంత్‌తో పాటు సభ్యులు బత్తులనరసయ్య, జాన్, చందు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ మండలంలో పిన్నా వయసులోనే (పెళ్లి కాని)

## సర్పంచ్గా కాంగ్రెస్ బలపరిచిన పోలంపల్లి సచిన్ గెలుపు

### అభినందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంతో పాటు నియోజకవర్గంలోనె దాదాపు పిన్న వయస్సులో పెళ్లికాని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యువకుడు తర్లపాడు గ్రామసర్పంచ్ గా గెలుపొంది ప్రజల ప్రశంసలతో పాటు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మన్ననలు పొందాడు విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు పెంపొంది చిన్న వయసు లో తండ్రిని కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో విద్యాభ్యాసం పూర్తి చేశారు మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన పోలంపల్లి సచిన్ డిగ్రీ హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో అభ్యా సించేటప్పుడే ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి కాలేజీ అధ్యక్షుడిగా నాయకత్వ లక్షణాన్ని అలవర్చుకొని డిగ్రీ అనంతరం సొంత గ్రామంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఎదిగి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేస్తూ ప్రజల్లో మమేకమయ్యారు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు యూత్ లీడర్ గా ప్రజా సమస్యలు ప్రతిపక్షంలో నిలదీయడంతో పాటు అధికారంలోకి వచ్చిన సందర్భంగా గ్రామ సమస్యల పట్ల అవగతం చేసుకోవడాన్ని ఎమ్మెల్యే గమనించి పిన్నవయసు యువకుడైన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగానే ఎంపిక చేయడం గమనార్హం అయితే గ్రామంలో తోటి పోటీ అభ్యర్థులకు దీటుగా ప్రచారం చేసి గెలుపొందడం కొసమెరుపు ఈ దరిమిలా సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రత్యేకంగా సచిన్ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే సైతం తన ప్రసంగంలో పిన్నవయసులో పదవి పొందిన వ్యక్తిగా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ అభివృద్ధికి పాటుపడి మరింత పేరు ప్రఖ్యాతులు సంపాదించి ఎదగాలని కోరారు ఈ సందర్భంగా యువ సర్పంచ్ సచిన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్తో పాటు మండల స్థాయి పార్టీ శ్రేణులకు సర్వదా కృతజ్ఞుడుగా ఉంటానని అలాగే తమపై అత్యంత విశ్వాసంతో గెలిపించిన తర్లపాడు గ్రామ ప్రజల తీర్పు కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే కోరిన మేరకు ఈ గ్రామ బిడ్డగా అభివృద్ధి ధ్యేయంగా తారతమ్య భేదం లేకుండా పార్టీల ప్రమే యాన్ని పక్కనపెట్టి అందర్నీ కలుపుకొని పనిచేస్తానని సచిన్ అన్నారు.

## ప్రజల ఉపాధిని దెబ్బతీసే జిరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి



**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు వామపక్షాల ఆధ్వ ర్యంలో గాంధీ విగ్రహం ముందు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ పథకాన్ని రద్దుచేసి కొత్తగా తెచ్చిన ప్రజల ఉపాధిని దెబ్బతిసే జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని వామపక్ష పార్టీల జిల్లా నాయ కులు నందిరామయ్య, దుర్గం నూతన్ కుమార్, ఎస్ ఎన్ రెడ్డి, జె రాజు, కే రాజన్న, సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద నిరసనలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గుడ్డిలో మెల్లగా, ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న ఎం.జి.ఎన్. ఆర్.ఇ.జి.ఎస్ ఉపాధి పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్తగా జి రామ్ జి చట్టాన్ని తీసుకొని రావడం దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ఉపాధిని దెబ్బతీయడమేనని విమర్శించారు. చట్టంలో పని హక్కుని తీసి వేయడం, 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయించడం చూస్తుంటే రానున్న రోజుల్లో చట్టాన్ని, ఉపాధి హక్కుని రద్దు చేయడమేనని పేర్కొన్నారు. గాంధీ పేరుతోనే ఉన్న చట్టాన్ని తీసి వేయడం తగదని అన్నారు. ఉపాధి చట్టాన్ని చేయడం కోసం గతంలో వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాన్ని, జీ రామ్ జీ చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని, మెరుగైన ఉపాధి చట్టాన్ని సాధిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె లక్ష్మి. మహమూద్, రామ్ లక్ష్మణ్, బక్కన్న, సుజాత, వెంకటేష్,నారాయణ, గంగన్న పాల్గొన్నారు.

## సర్పంచుల పదవి కాలాన్ని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలకే కేటాయించాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి





**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** సర్పంచుల పదవీ కాలాన్ని గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్యలకే కేటాయించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఇటీవల ఎన్నికల్లో గెలిచిన గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ శ్రీకారం చెసిన సందర్భంగా పలు ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ఖానాపూర్ కడెం పెంబి దస్తూరా బాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాల్లోని పలు గ్రామాల్లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పెంబి మండల కేంద్రంలోని పెంబి గ్రామపంచాయతీ ఖానాపూర్ మండలంలోని తర్లపాడు, మస్కాపూర్ గ్రామపంచాయతీలో, కడెం మండలంలోని అంబర్పేట గ్రామంలో జన్నారం మండలంలోని తలమడుగు, పొన్కల్, ఉట్నూర్ మండలంలోని ఘన్పూర్ గ్రామపంచాయతీల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు ముగిసినందున వార్డు సభ్యులకు గానీ సర్పంచ్ కు గానీ పోటీ చేసి ఓడిపోయిన వారందరినీ ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు కలుపుకొని పోయి సమిష్టిగా గ్రామాభివృద్ధిపై చర్చించి అభివృద్ధి చేయాలన్నారు. గ్రామాల్లో ముందుగా సమస్యలను సేకరించి ఏ సమస్య అయితే తీవ్రంగా ఉందో ఆ సమస్యను మొదటి దశలోనే పరిష్కరించి మిగతా సమస్యలను కూడా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పూర్తి సహకరిస్తుందని నిధుల మంజూరుకి తాను కూడా సహకరిస్తానని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. పాలకవర్గ సభ్యులు అందరూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. తర్లపాడు సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులో సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందడం అభినందనీయమని ఆ గ్రామ సర్పంచ్ అభినందించారు. మస్కాపూర్‌లో జరిగిన సర్పంచ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆ గ్రామంలో మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రమాణ స్వీకారం చేయించడంలో ఆయా మండల స్థాయి డిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాషాయం తీర్థం పుచ్చుకున్న ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు


– హస్తం జండా తీసి కాషాయం జండా కప్పుకున్న ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు – ఎన్నికలు ముగిసిన బీజేపీలోకి వలసలు ఆగడం లేదు





**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ రూరల్ మండలం లంగ్డాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నరేందర్, ముఖ్య నాయకులు రవి, వార్డు మెంబర్ లు సత్తెమ్మ, పల్లపు లక్ష్మి, జక్కుల రాజు, విజయ లక్ష్మీ నారాయణ, విజయ్‌తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, శ్రావణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 5 గురు రైతులను 7గురు కాపు సర్పంచులకు సన్మానం



**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** రైతు దినో త్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఖానాపూర్ తిమ్మాపూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని 5గురు రైతులతో పాటు ఇటీవల సర్పంచులుగా 7 గ్రామాల్లో గెలిచిన మున్నూ రుకాపులను మంగళవారం ఘనంగా సన్మానించారు దిలావర్పూర్ గ్రామానికి చెందిన కదారి రాజేశ్వర్ బావ పురం కె దోస నారాయణ మేడం పెల్లి మంగళారపు రవి రంగంపేట ఓడ్డేటి నాగన్న సింగపూర్‌కు చెందిన కుందారపు శ్రీనివాస్‌లను ఉత్తమ రైతులుగా ఎన్నుకొని జూనియర్ కళాశాల చౌరస్తాలో గల రైతు విగ్రహం ముందు సన్మానించారు అనంతరం మున్నూరు కాపులకు చెందిన సర్పంచులు మస్కాపూర్ గ్రామంలో దొనికెని లక్ష్మీ దయానంద్ సూర్జా పూర్ బక్క శెట్టి వెంకటరములు,బాదనకుర్తి పర్వపు రోహిత శ్రీనివాస్ తర్లపాడు పోల్లంపల్లి సచిన్ బావ పూర్కు చెందిన బాస మంగవ్వ రాజేశ్వర్ ఎర్ర చింతల్ బండారి పుష్ప రవీందర్ లను అలాగే సాయిబాబా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొక్కులప్రదీప్ తిమ్మాపూర్ మున్నూరు కాపు సంఘం సన్మానించింది మట్టిలో పుట్టి దేశానికి రైతే రాజు అన్నట్లు గుర్తించి రైతు దినోత్సవం జరుపుకొని రైతు బిడ్డ లయిన మున్నూరు కాపులు వివిధ పార్టీల్లో సర్పంచులుగా గెలిచిన సందర్భంగా వారితో పాటు ఉత్తమ రైతులను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం ఇస్తారు రాములు సిరిపురం నాగరాజు బీసీ రమేష్ రాజుర సత్యం పోలంపల్లిశంకర్ తదితరులు పాల్గొన్నారు వేణుగోపాల్ మడిగేలా గంగాధర్ ముల్తాని సాయన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తాన్ని వీడి కమలాన్ని చేత పట్టిన సర్పంచ్, ఉపసర్పంచ్





**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం హనుమాన్ తండా గ్రామ సర్పంచ్ పవర్ పుష్పలత జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ పవర్ రాజేష్ ఉప సర్పంచ్ ప్రహ్లాద్ తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, కంకేట సర్పంచ్ సోహెబ్, చెన్న రాజేశ్వర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం



**జన్నారం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని జన్నారం మండల ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ అన్నారు.

జన్నారం మండల కేంద్రంలోని పోనకల్ రైతు వేదికలో %శ్రీఖశ్రీఓ% (న్యాచురల్ మిషన్ న్యాచురల్ ఫామింగ్) పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం. భూమి సారవం తంగా ఎండిపోకుండా ఉండడం, పర్యావరణాన్ని కాపాడడం వలన రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు. దీనికి సంబంధించి ధర్మారం, చింతలపల్లి, మరియు లింగయ్య పల్లె గ్రామాలకు సంబం ధించిన 125 ఎకరాల భూమిని ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఈ పథకంలో భాగస్వామ్యమైన రైతులకు రెండు సంవత్సరాల పాటు ప్రోత్సాహకాలు, ప్రకృతి సాగులో పాటించాల్సిన మెలకువలు, పద్ధతుల గురించి తెలపడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆహార భద్రత పథకంలో భాగంగా 50% రాయితీపై వచ్చిన వేప నూనె మండలంలో అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు మీ క్లస్టర్ కు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మల్యాల త్రిసంధ్య దివ్య, లవన్, అక్రమ్ అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లోనె ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలంటూ రాష్ట్ర ప్రజా దర్బార్లో వినతి





**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఖానాపూర్ ప్రాంతంలోనే నిర్మించాలంటూ ఖానాపూర్ బజరంగ్దళ్ నాయకులు జెఎ సి కార్యదర్శి కాశి వేణి ప్రణయ్ కుమార్అన్నారు రాజ ధాని హైదరాబాదులోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా దర్బార్ ప్రజావాణిలో ఇన్చార్జి చిన్నారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణాకు సైతం వినతి పత్రం సమర్పించి, ఖానాపూర్ పాత తాలూకాలోనే నిర్మించాలని,ఉట్నూర్ తాలూకాలో నిర్మించ వద్దంటూ వినతి పత్రంలో కోరారు.

## సింగరేణి బలం కార్మికులే..

- కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే ప్రాధాన్య అంశాలు
- మార్పులను అందిపుచ్చుకొని ముందుకుసాగితే సింగరేణికి సుస్థిర భవిష్యత్
- సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్





**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని, తరతరాల శ్రమ, క్రమశిక్షణ, పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని, 137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్ కొనియాడారు . ఈ సందర్భంగా సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించిన సీఎండీ డి.కృష్ణ భాస్కర్ సింగరేణి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ భవిష్యత్ దిశపై ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. కార్మికుల శ్రమ, క్రమశిక్షణ, పరస్పర విశ్వాసమే సింగరేణి అసలైన బలమని సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి సీఎండీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మరింత మెరుగుపరచడం, పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడమే లక్ష్యమని, ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఏడాది ఎన్నో వాతావరణ ప్రతికూలతలు, సాంకేతిక సవాళ్లు, మార్కెట్ మార్పులు ఉన్నప్పటికీ భద్రత ప్రమాణాలను పాటిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగినట్లు గుర్తుచేశారు. ఈ ప్రయత్నంలో ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి చూపిన బాధ్యతలను ఆయన ప్రశంసించారు. రానున్న సింగరేణి భవిష్యత్ ను అందరం ప్రశ్నించుకోవాలని, వాటికి సమాధానాలు వెతుక్కోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ దిశలోనే ఉత్పత్తి సామర్థ్యం, సంస్థ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాల కోసం మన అనుభవం, సామర్థ్యంతో రాణించే ఇతర రంగాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, కీలక ఖనిజాలు, అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయా అనే అంశాన్ని మనం పరిశీలించడం ప్రారంభించామన్నారు. ఇవి ఇంకా ఆలోచన దశలోనే ఉన్నప్పటికీ, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా ముందే సిద్ధమవ్వాలన్న భావనతోనే ప్రయత్నాలు సాగిస్తున్నామని వివరించారు. అలాగే ఇంధన రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో సింగరేణి ఏ పాత్ర పోషించగలదో అన్న దానిపై కూడా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక బాధ్యతలో భాగంగా, పరిసర ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో సింగరేణి తన వంతు పాత్రను కొనసాగిస్తోందని వివరించారు. సింగరేణి లో మహిళా శక్తి పెరుగుతున్న తీరు, గనుల్లో, ఆపరేషన్లలో, రక్షణ బృందాల్లో మహిళల భాగస్వామ్యం సింగరేణి పరిణతికి గొప్ప సూచికగా అభివర్ణించారు. రెస్క్యూ జట్లు, గనుల నిర్వహణకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపులతో స్ఫూర్తి పొందుతూ మన పనితీరును మరింతగా మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. సరైన వేగంతో, సరైన దిశలో, పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే, సింగరేణి తన సుస్థిరతను కాపాడుకుంటూ మారుతున్న కాలానికి తగినట్టుగా మారగలదన్న నమ్మకం ఉందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 28, 29 వ తేదీలలో జనగామ జిల్లాలో జరుగనున్న విద్యా సదస్సుకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం రోజున మండల విద్యా శాఖాధికారి విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిల్లపెల్లి బాపు మాట్లాడుతూ ఈనెల 28 ,29న జనగామ జిల్లాలో జరగనున్న సదస్సులో పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, ప్రొ.కె.నాగేశ్వర్, కేంద్ర ఆర్టీఐ మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎ. నర్సిరెడ్డి, మరియు రాష్ట్ర శాఖ బాధ్యులు ముఖ్య వక్తలుగా పాల్గొని సందేశం ఇవ్వనున్నారు. కావున ఈ సదస్సుకు మండలంలోని ఉపాధ్యాయులు మరియు విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సాత్పాడి నర్సయ్య, సభ్యులు పార్వతి చిలకయ్య, రామస్వామి, శ్రీనివాస్, లింగన్న తదితరులు పాల్గొన్నారు...

## సర్పంచ్ ఎన్నికల్లో మద్దతు తెలుపలేదని దాడి



**జన్నారం, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని హాస్టల్ తండా గ్రామ నూతన సర్పంచ్ బాణోత్ జయ శ్రీ,ఆమె భర్త ఏజీపీ బానోత్ సంతోష్,అంబాజి,సుధాకర్, తిరుపతి, భీమా, అఖిల్, అంబాలి భాయ్ లు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తమకు మద్దతు తెలుపకుండా ఇతరులకు మద్దతు తెలిపానని కోపంతో తనపై దాడికి పాల్పడ్డారని అదే గ్రామానికి చెందిన బాదావత్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ప్రస్తుత సర్పంచ్ కు మద్దతు తెలుపలేదని కోపంతో నన్ను మరియు నా కుటుంబ సభ్యులను,చిన్న పిల్లల పైన సర్పంచ్ జయశ్రీ,ఆమె భర్త ఏజీపీ సంతోష్ లు తమకు మద్దతు తెలుపలేదని,అలాగే కవ్వాల్ గ్రామ పంచాయతీ లో త బంధువు శేషు రావు ఓటమి కి కూడా నువ్వే బాధ్యుడవని అన్యాయం గా తనపై దాడి చేశారని,నానా బూతులు తిట్టారని, వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## 60 కోట్లతో మక్తల్ మున్సిపాలిటీలో 20 ఏళ్లకు సరిపడే అభివృద్ధి చేయాలి

**- రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యోజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): నిర్లక్ష్యానికి గురైన మక్తల్ మున్సిపాలిటీ 20 సంవత్సరాలకు సరిపడే ప్రజలకు మౌలిక వసతులకై 60 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉంటుందని అందుకుగాను దీరికాలిక స్వల్పకాలిక ప్రణాళికతో పనులు చేపట్టాల్సి ఉంటుందని రాష్ట్ర క్రీడా,పశుసంవర్ధక,యువజన సర్వీస్ ల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ మున్సిపాలిటీలో సంబంధిత అధికారులతో కలిసి వార్డులలో పర్యటిస్తున్న అన్నారు. మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలలో మోటారు బైక్ పై 4,5,15 వార్డులలో గల్లి గల్లి తిరుగుతూ ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో తాగునీరు,సీసీ రోడ్లు,డ్రైనేజీలు పలు అభివృద్ధి పనుల పై అధికారులకు వివరించారు. మరి ముఖ్యంగా నాలుగవ వార్డులోని మారుతీ నగర్ కాలనీలో మహిళలు వెళ్లేందుకు మరుగుదొడ్లు లేక పడుతున్న ఇబ్బందులను మహిళలు కాలనీ ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి త్వరలోనే మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు డోంగుల ఆంజనేయ స్వామి దేవాలయం వరకు సిసి రోడ్డు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం స్లాబ్ లెవల్ అయినటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. తమ ఇంటి ముంగిటకు వచ్చిన మంత్రిని మహిళలు, వృద్ధులు,చిన్న పిల్లలు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం విలేకరులతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలగుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అభివృద్ధికి నోచుకోలేదని తాగునీటి సమస్య ప్రధానంగా ఉందని ప్రతి వార్డుల్లో గల్లీలో డ్రైనేజీలు దిగువకు మురుగనీరు





చేరలేక దుర్గంధంలో ప్రజలు ఉన్నారని వీధుల్లో నుండి రోడ్డు పైకి రావడానికి కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పట్టణంలోని ఏరుకలవాడ,యాదవ నగర్, కురువ గేరి, తిరుపతి గేరి, గుంతలి గేరి, రేషమ్ వాడి,నందిని నగర్,ప్రాంతాలలో పలు సమస్యలు ఉన్నాయని ఈ ప్రాంతంలో నివసిస్తున్న వాళ్లకు శవాలను పూడ్చేందుకు స్థలాలు లేకుండా ఉన్నాయని తిరుమలయ్య చెరువు అభివృద్ధి కోసం మంజూరైన రెండు కోట్లతో ఈ ప్రాంతంలో ఖర్చుపెట్టి కానాపురం రోడ్డు ఏరుకలవాడ నుండి కన్యకా పరమేశ్వర ఆలయం వరకు రోడ్డును వేసి ఎగువ భాగంలో శవాలను పూడ్చేందుకు స్మశాన వాటికను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. పట్టణం నుండి రోజు వందలాది మంది పొలాలకు వెళ్లే రహదారి మధ్యలో చెరువు అలుగునీరుతో పాటు, పట్టణ ఎగువ నుంచి పెద్ద మొత్తంలో వస్తున్నటువంటి మురుగునీరు నిలిచిపోవడంతో రైతులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో స్వయంగా వెళ్లి చూస్తే రైతులు చెప్పిన దానికంటే చాలా ఘోరమైన పరిస్థితిలో రహదారి ఉందని కాబట్టి రైతుల కోరినట్లు రెండు లేదా మూడు పైపులు వేసి కలవట నిర్మాణం చేస్తే అది స్థిరమైన పరిష్కారం కాదని అక్కడ అక్కడ కల్వర్టు నిర్మాణం చేస్తే శాశ్వత పరిష్కారం ఉంటుందని ఆయన అన్నారు. పట్టణంలో మూడు స్థలాల్లో నిర్మాణం అవుతున్న వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి అవుతుందని దానితో కొద్ది రోజుల్లోనే ప్రస్తుతము మున్సిపాలిటీలో ప్రధాన సమస్యగా ఉన్న తాగునీటి సమస్య తీరుతుందన్నారు. పట్టణం విస్తరించడం వల్ల ఇళ్ళ నిర్మాణాలకు శుభకార్యాలు చేసుకోవడానికి కాళీ స్థలం లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఆ ప్రాంత ప్రజలు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వీరభద్ర స్వామి ఆలయం దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో చిన్నపాటి కళ్యాణ మండపం నిర్మాణం చేయడానికి నిధులు త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ ఇంజనీర్ నాగ శివ,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆశలకు 3 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): మక్తల్ మండలంలోని కర్ని పిహెచ్ సి ఆశల సమస్యలు పరిష్కరించాలని కర్ని పిహెచ్ సి ముందు ఆశలు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశలు నిరంతరం పనిచేస్తున్నారు. వీరి పట్ల ప్రభుత్వ అధికారులు సర్వేలు చేయించుకుంటూ మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశలకు కనీస వేతనం ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మిక వర్గం పెట్టుబడుదారులు,యజమానులకు వ్యతిరేకంగా పోరాటాలను సిద్ధపడినప్పుడే తమ హక్కులను కాపాడుకోగలరని అన్నారు. ఆధునిక ప్రభుత్వాలు యాంత్రీకరణ పేరుతో కార్మికుల ఉపాధిని కొల్లగొట్టి, శ్రమ దోపిడిని కొనసాగించి, జీవన ప్రమాణాలను తగ్గిస్తున్నాయని విమర్శించారు. సంపద సృష్టికర్తలకు సంపదపై ఆధిపత్యం దా కే విధంగా సిఐటియు పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ని పిహెచ్ సి ఆశ కార్యకర్తలు గోవిందమ్మ, కార్యదర్శి అమీనా బేగం, కోశాధికారి యశోద, ఉపాధ్యక్షురాలు అనిత ఇందిరమ్మ, సుజాత,భాగ్యమ్మ మహేశ్వరమ్మ, డి జయమ్మ, బి అనిత, సులోచనమ్మ, అనురాధ, లక్ష్మీ, ఎం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## అష్టాదశ శక్తిపీఠం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్

గద్వాల డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి): అష్టాదశ శక్తిపీఠాలలో 5వ,శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ బాల అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ కూడా చేశారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని,అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు. వేద పండితులు ఆలయ





బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని మండపంలో గవర్నర్ కు పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, దేవాదాయ శాఖ కమిషనర్ డా. ఎస్. హరీష్,ఐ.ఏ.ఎస్.జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు,అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్,గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుందూ,గవర్నర్ ఏడీసీ కాంతిలాల్ పటేల్,ఐ.పి.ఎస్,గవర్నర్ సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు,గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి పవన్ సింగ్,డీఎస్పీ మొగలయ్య, పురావస్తు శాఖ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి,ఆర్డీవో అలివేలు,ఈ.ఓ దీప్తి,తహసీల్దార్ మంజుల,హార్టికల్చర్ అసిస్టెంట్ వేణు,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మత్స్యకారులకు ఇక మంచి రోజులే..**
**- వనపర్తి జిల్లాలో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లల పంపిణీకి రంగం సిద్ధం**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో 2.20కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జిల్లా మత్స్యకార సహకార సంఘాల నాయకులతో కలిసి నల్లచెరువులో లక్ష చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో 2.20కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. నల్ల చెరువులో ఈరోజు లక్ష చేప పిల్లలను విడుదల చేసి, జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. చేపల ఉత్పత్తిలో





తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారులు జీవనోపాధిని బలోపేతం చేయడం కోసమే ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మొత్తం రెండు కోట్ల 20 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వింగ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి తో కలిసి ప్రారంభించారు. పోలీస్ 11, అంజి 11 జట్ల మధ్య మ్యాచ్ ను ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ కొంతసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జిల్లా మత్స్యశాఖ డి డి ఖదీర్ అహ్మద్, ఏడి లక్ష్మప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మత్స్యకార సహకార సంఘాల నాయకులు కృష్ణయ్య, లక్ష్మయ్య, చంద్రమౌళి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రహదారి భద్రతపై సమన్వయ పోరాటం

**- జనవరి 1 నుంచి 31 వరకు రోడ్ సేఫ్టీ మాసోత్సవాలు - కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి బ్యూరో) జిల్లాలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో ఉన్న నేపథ్యంలో,



వాటిని నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. జనవరి 1, 2026 నుంచి జనవరి 31, 2026 వరకు నిర్వహించనున్న రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రజా జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా నిర్వహించాలని సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వి.సి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డి.జానకితో కలిసి ఆర్&బి, పోలీస్, నేషనల్ హైవేస్, ట్రాన్స్‌పోర్ట్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై సున్నా సహనం పాటించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, పోస్టర్లు, ఫ్లెక్సీల ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. అలాగే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ రోడ్ మార్కింగ్, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ ప్రమాణాలు కచ్చితంగా అమలు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, రోడ్ సేఫ్టీ మంత్‌లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. యువత అతి వేగం, స్టంట్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి సమయంలో ర్యాష్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సేవలు అందేలా పోలీస్, ఆరోగ్య శాఖ, అంబులెన్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, డీటీఆర్‌బీ డీఎస్పీ రమణ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సైన్స్ ఫేర్ లో శివ శివాని స్కూల్ విద్యార్థులకు పథకాల పంట

గద్వాల డిసెంబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):ఈ నెల 22 నుండి 23 వరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ లో శాంతినగర్ శివ శివాని విద్యార్థుల తమ ప్రతిభను ప్రదర్శించారు. జూనియర్ విభాగంలో గ్రీన్ రైజ్ ఫ్యూచర్ జోన్ ప్రదర్శనకు గాను జిల్లా మొదటి స్థానం, చిత్రలేఖనంలో వికసిత భారత్ 2047 లో ప్రతిభ చూపి జిల్లాలో మొదటి స్థానం దక్కించుకోగా సీనియర్ విభాగంలో 360 డిగ్రీస్ సేఫ్టీ అస్యూరెన్స్ మోడల్ ను ప్రదర్శించి జిల్లా లో రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు.గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరిగింది.ప్రతిభ చూపిన విద్యార్థులను శివశివాని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లాలో విస్తరించి ఉన్న జాతీయ రహదారి, ఆర్ అండ్ బి రోడ్లపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పోలీస్, ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాద నివారణకు అవసరమైన ఏర్పాట్లపై సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 నెంబరుకు ఫోన్ చేయాల్సిన విషయాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ఆలస్యం లేకుండా క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, అంబులెన్స్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని సూచించారు. జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్ స్పాట్లు అయిన వెల్టూరు, పాలెం, మదర్




థెరిసా కూడలి, అమడబాకుల, రంగాపూర్, ఆనందభవన్ ప్రాంతాల్లో ఇప్పటికే చేపట్టిన ప్రమాద నివారణ చర్యలున్నప్పటికీ ఇంకా ప్రమాదాలు జరుగుతున్న కారణాలను లోతుగా పరిశీలించాలని అన్నారు. ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, వేగం కొలిచే యంత్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనవరి నెలలో నిర్వహించనున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రమాదాలను తగ్గించే చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వనపర్తి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు వనపర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసేలా మరమ్మతులు చేయించడంతో పాటు బస్టాండ్ కూడలి, అంబేద్కర్ కూడలిలో కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనవరి 1వ తేదీ నుంచి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మదనపూర్ బ్రిడ్జి పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, వనపర్తి రోడ్డు వద్ద అండర్‌వే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బాలాజీ, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్టీఓ సుబ్రమణ్యం, ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఆర్డీవో మానస, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ ఈఈ ఆర్ అండ్ బి సీతారామ స్వామి, డీఎం ఆర్టీసి, జాతీయ రహదారి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గ్రామాల పునరావాసం పారదర్శకంగా చేయాలి

**పునరావాసం అంటే సంపూర్ణ జీవన వ్యవస్థ**
**గ్రామాల పునరావాసంలో అన్ని శాఖల సమన్వయం అవసరం**
**నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశానికి తలమానికంగా నిలుస్తోందని, దాని ప్రత్యేకతను కాపాడుకుంటూనే టైగర్ రిజర్వ్ పరిధిలోని తరలింపు గ్రామాల పునరావాసం, పునర్నిర్మాణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అటవీ, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాలపునరావాస%-- %పునర్నివాస ప్రక్రియపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర పాల్గొన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని కొల్లంపెంట, సర్లపల్లి, కుడిచింతల బైలు, తాటిగుండల పెంట గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల తరలింపు ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎన్‌టీసీఏ నిబంధనల ప్రకారం కాలపరిమితిలో, పారదర్శకంగా జరగాలని, గ్రామాల పునరావాసం నిమిత్తం అచ్చంపేట డివిజన్, లింగాల మండలంలోని బాచారం రిజర్వ్



ఫారెస్ట్‌లో 1501.88 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇన్-ప్రిన్సిపల్ (స్టేజ్%--××%) అనుమతి లభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అనుమతితో పునరావాస కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి మార్గం సుగమమైందన్నారు. పునరావాసం అంటే కేవలం ఇళ్ల నిర్మాణమే కాకుండా సంపూర్ణ జీవన వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పునరావాస ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 160 మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన 15 లక్షల రూపాయల పరిహారానికి సంబంధించి జాయింట్ బ్యాంకు ఖాతాలు వెంటనే తెరవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమిని రెవెన్యూ పట్టాలతో అందించనున్నట్లు, ఆ భూమి విక్రయానికి 10 సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సార్లపల్లి సర్పంచ్ రాములు గ్రామ ప్రజలకు సంబంధించిన వివిధ అంశాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్టేట్ ఇమ్రాన్ సిద్దికి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని యువకుడి మృతి



**హసన్‌పర్తి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవన్న పేటకు చెందిన పంజాల చరిత్ దుర్మరణం చెందాడు. మడిపల్లి-ఉనికిచెర్ల రహదారిపై మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని వెనుక నుంచి వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వేగంగా వచ్చిన టిప్పర్ అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## పేదల శ్రమను దోచుకునేందుకే నూతన బిల్లు

– బిల్లును వ్యతిరేకిస్తూ కళ్ళకు గంతలతో నిరసన
– ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ



**నర్సంపేట డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేకంగా నర్సంపేట లోని అంబేద్కర్ సెంటర్లో ఎం సిపిఐ %జ% యు%్ట% నాయకుల వినూత్న నిరసన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బి జి రాంజీ బిల్లుకు వ్యతిరేకంగా ఎం సిపిఐ %జ%యు%్ట% నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట లోని అంబేద్కర్ సెంటర్లో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలపడం జరిగింది . అనంతరం నూతన బిల్లు ప్రతులను దహనం చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎంసీపి ఐ యు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధా,మాట్లాడుతూ ఎన్నో ప్రజా పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఎంతో ఆసరాగా నిలిచిందని ఇప్పుడు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం బిల్లు వల్ల పేదల కూలీల ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు కూలీలకు మరిన్ని పరిధిలో పెంచి వారికి ఆసరాగా నిలవాల్సింది పోయి మాకేం సంబంధం లేదన్నట్లుగా 40 శాతమే కేంద్రం భరిస్తుందని 60 శాతం నిధులు రాష్ట్రాలే భరించాలని చేతులు దులుపుకోవడం సిగ్గుచేటు అన్నారు .ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బిళ్ళని కార్పొరేషన్ అనుకూలంగా తీసుకొచ్చిన బిల్లు మాత్రమేనని, పేదల శ్రమను దోచి కార్పొరేట్లకు సంపద చేకూర్చడానికే కేంద్రం కంకణం కట్టుకుందన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు ఎంతో కొంత ఉపాధి హామీ పథకం ఆసరాగా నిలిచిందని మళ్లీ ఈ పథకం నిర్వీర్యంతో పట్టణాలకు వలస బాట పట్టే ప్రమాదం పొంచి ఉందన్నారు . మహిళా సంక్షేమమే తమ ధ్యేయమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల ఉపాధి దెబ్బతీస్తూ వారికి ఉపాధి లేకుండా చేస్తుందన్నారు .ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకొని యధావిధిగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ 125 రోజుల పని దినాలను కల్పిస్తూ వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,కేసెట్టి సదానందం,మోటం సురేష్, ప్రభాకర్, రాజు జన్ను నీల, సిహెచ్ పుష్ప అచల ప్రమీల ఈర్ల అనూష,జన్ను విజయ, కోమల జయ, గడ్డం శ్రీను,ఆకుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సమయస్ఫూర్తితో 108 సిబ్బంది సేవలు

– అంబులెన్స్‌లోనే ప్రసవం.. తల్లి-బిడ్డ క్షేమం



**హసన్‌పర్తి,డిసెంబర్-23(ప్రజాజ్యోతి) :** పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు హసన్‌పర్తి 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో సేవలందించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం జరిపారు. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట ప్రాంతానికి చెందిన జి. ఝాన్సీకి ఇంటివద్దే పురిటి నొప్పులు తీవ్రంగా పెరగడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్ సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రి కి తరలిస్తున్న క్రమంలో నొప్పులు అధికమవడంతో అంబులెన్స్‌లోనే 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ స్వాతి, పైలట్ తిరుపతి కలిసి సాధారణ ప్రసవం నిర్వహించారు. దీంతో పండంటి మగబిడ్డ జన్మించాడు.అనంతరం తల్లి, బిడ్డను హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి కి తరలించి అవసరమైన చికిత్స అందించారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అంబులెన్స్‌లోనే ప్రసవం జరిపిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది కూడా 108 సిబ్బందిని అభినందించారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ




**చిట్యాల (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23 :** వెంకట్రావుపల్లి (సి)గ్రామానికి చెందిన బీరవోలు వేణుగోపాల రెడ్డి కుటుంబం స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనం కొరకై ప్లేట్లు,గ్లాసుల పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు చెప్పినట్లుగా బాగా చదువుకొని జీవితంలో గొప్పగా రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మాట్లాడుతూ వేణుగోపాల రెడ్డి కుటుంబం పేద విద్యార్థుల కోసం ఈ కార్యక్రమం చేపట్టడం అభినదనీయం అని అన్నారు. ఏ స్థాయిలో ఎక్కడ ఉన్నా దేశం కోసం మన ప్రాంత బాగు కోసం ఆలోచించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళాదేవి, సదయ్య, ఉస్మాన్ అలీ, కూచనపల్లి శ్రీనివాస్, రాం నారాయణ, సుజాత, శంకర్ బుజ్జమ్మ, వార్డు మెంబర్ తౌటం నవీన్, గ్రామస్తులు శ్రీనివాస్ తదీతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురి కావద్దు

సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్



**ఎల్కతుర్తి డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలో కే జీ బి వి లో మానసిక ఆరోగ్యం గురించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ తరపున డాక్టర్ ప్రహసిత్ సైకియాట్రిస్ట్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు శరీరకంగా మానసికంగా ధ్రుడంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా రూపకల్పన చేసుకుని చదవాలని అలాగే ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. పరీక్షలలో పాస్ అవుతామా ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు గంజాయి, కోకేన్, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వీటివల్ల జరిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. ప్రతి పాఠశాల 100 గజాల ఆవరణంలో ఎలాంటి పొగాకు సంబంధించిన ఉత్పత్తులు అమ్మకూడదని సూచించారు. అలాగే చెడు వ్యాసనాలకు బానిసలు అయినా వాటి నుండి విముక్తి పొందడానికి 14,416 టెలీ మనాస్ కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అలాగే విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వాటి నుండి ఎలా బయట పడాలో తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీ బి.వి పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రాజశేఖర్, డాక్టర్ మునీబు, సి హెచ్ ఓ నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజు కుమార్, సోషల్ వర్కర్ నరేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో క్యాంపస్ నియామకాలు




**హసన్‌పర్తి,డిసెంబర్-23(ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్), వరంగల్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరపు తొలి సెమిస్టర్‌లో క్యాంపస్ నియామకాలు విశేష విజయాన్ని సాధించాయి. బహుళజాతి అగ్రశ్రేణి సమాచార సాంకేతిక, కోర్ ఇంజనీరింగ్ సంస్థల్లో 317 మందికి పైగా బీటెక్, ఎంటెక్ విద్యార్థులు ఎంపికయ్యారని కిట్స్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 30కు పైగా సంస్థలు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.5 లక్షల నుంచి రూ.15.50 లక్షల వరకు వేతన ప్యాకేజీలు ప్రకటించాయి. ప్రస్తుత సెమిస్టర్‌లో ప్రముఖ బహుళజాతి సంస్థలు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేశాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బహుళజాతి సంస్థలు క్యాంపస్ నియామకాలకు సిద్ధంగా ఉన్నాయని కిట్స్ కోశాధికారి పి. నారాయణరెడ్డి తెలిపారు. చివరి సంవత్సరం విద్యార్థులు ఇంటర్వ్యూలకు సన్నద్ధంగా ఉండాలని, మెరుగైన వేతనాలతో ఉద్యోగాలు సాధించాలంటే నిరంతర అభ్యాసం, ఆధునిక సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి అవసరమని సూచించారు. విద్యార్థులు ఎల్లవేళలా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకుంటూ ఉద్యోగ సాధనపై దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి అన్నారు. మూడు దశల్లో వ్రాత పరీక్ష, సాంకేతిక పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక ప్రక్రియ పూర్తిచేశారని వివరించారు. పది విభాగాలకు చెందిన 317 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాలలో నూతన ఆవిష్కరణలు, పరిశోధన, ఉపాధి అవకాశాల అభివృద్ధిపై దృష్టి సారించిన బోధనా విధానం అమలులో ఉందని, ఇది ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా రూపుదిద్దుకుంటోందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ యాజమాన్య సభ్యులు,వి సతీష్ కుమార్, డీన్‌లు, విభాగాధిపతులు, బోధన-బోధనేతర సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్






**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి, డిసెంబర్ 23 :** మంగళవారం రోజున భూపాలపల్లి మంజూరునగర్ లోని కల్వరి చర్చిలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకు కోసి వేడుకలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మరియు వివిధ చర్చిల పాస్టర్లు నాయకులు పాల్గొన్నారు

## బిట్స్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

శాంతినికేతన్ హై స్కూల్ ముందు ధర్నా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 23 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు శాంతినికేతన్ హైస్కూల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ భూపాలపల్లి బిట్స్ బిట్స్ పాఠశాల యాజమాన్యం శాంతినికేతన్ హైస్కూల్ పేరు మీద అనుమతులు తీసుకొని ఆ పాఠశాల పేరు వాడకుండా బిట్స్ స్కూల్ అని జిల్లా ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మించి విద్యార్థులను అడ్మిషన్ తీసుకొని మోసం చేశారని అన్నారు. విద్యార్థుల రిజిస్టర్,టి.సి, రికార్డ్ షీట్, విద్యార్థుల ఐడి కార్డ్, ఫీజు రసీదుల మీద శాంతినికేతన్ హైస్కూల్ అని ఉండాలి. కానీ బిట్స్ పాఠశాల పేరు పేరుమీద అక్రమంగా బిట్స్ పాఠశాలను నడిపించడం జరుగుతుంది అని అన్నారు. ఇంత పెద్ద మోసానికి పాల్పడుతున్న బిట్స్ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని అధికారులను సూటిగా ప్రశ్నించారు. బిట్స్ యాజమాన్యం పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాల నుండి శాంతినికేతన్ హైస్కూల్ మూసి వేసినప్పటికీ పాఠశాల నడుస్తుందని తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించి శాంతినికేతన్ హైస్కూల్ పేరు మీద అనుమతులు తీసుకున్నారని అన్నారు. జీవో నెంబర్ 1ఒకటి ప్రకారం ఏ ప్రైవేట్ పాఠశాల అయినా ఐదు సంవత్సరాలు పాఠశాల నడిపించకపోతే పూర్తిస్థాయిలో ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని నిబంధన ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు శాంతినికేతన్ పాఠశాలకు ఏ విధంగా షిఫ్టింగ్ పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన జిల్లా విద్యాశాఖ అధికారులపైన, శాంతినికేతన్ హైస్కూల్ అయితే కరుణాకర్ రెడ్డి, బిట్స్ యాజమాన్యం రాజేంద్రప్రసాద్ పైన చర్యలు తీసుకునేంతవరకు ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రవీణ్ జోసఫ్‌లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఒంటేరు రాజేష్, జంపాల పవన్, అజయ్, సాయి కృష్ణ, రజనీకాంత్, సాదన్, అంజాద్, ఉమేష్, రామ్ చరణ్, నజీర్, శ్రీరామ్.తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీలు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 23 :** కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, భూపాలపల్లి మహాదేవపూర్ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు మరియు ఆయా మండలాల యువజన సంఘాలు గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో గత టుడేస్ అనగా 22/ 12 /2025 నుండి రెండు రోజుల క్రీడా పోటీలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ డిప్యూటీ తహసిల్దార్ ఎం రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు ఆడడం వల్ల మేధాశక్తిని పెంచుకోవడం మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం మరియు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు కబడ్డీ బాయ్స్ మహాదేవపూర్ క్రీడాకారులు ప్రథమ బహుమతి గెలుపొందారు మరియు టగ్ ఆఫర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మరియు అథ్లెటిక్స్ బ్యాట్మింటన్ ప్రథమ బహుమతి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కాలేజీ నుండి గెలుపొందారు రన్నింగ్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ భూపాలపల్లి సీఐ నరేష్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలు నాయక్ చీఫ్ గెస్ట్ డీఈవో రాజేందర్ అధ్యాపకులు రాజ్ కుమార్ మై భారత్ వాలంటరీ వెల్దండ సురేష్ మరియు యువజన సంఘాలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి


సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్ఆర్






**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 23 :** రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి అని, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలకపాత్ర పోషిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజున సింగరేణి కాలరీస్ 137వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లిలోని సింగరేణి జీ.ఎం కార్యాలయంలో భూపాలపల్లి ఏరియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు కార్మికులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. జీ.ఎం కార్యాలయ ప్రాంగాణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎమ్మెల్యే, జీ.ఎం లు పూల వేసి నివాళులర్పించి, జెండావిష్కరణ చేశారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన కేకు కోసి వేడుకలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సింగరేణి సంస్థ వెన్నెముకలా నిలుస్తుందని, కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ ఆధునీకీకరణ, సాంకేతిక అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ, దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి మరింత ప్రగతి సాధించేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్తు కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ఎమ్మెల్యే శాలువాలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## సర్పంచి భర్త ఆగడాలకు అంతే లేదు



**టేకుమట్ల డిసెంబర్ 23 ప్రజాజ్యోతి :** మండలంలోని ద్వారక పేట గ్రామ సర్పంచ్ చెలకాని కళ భర్త రవి,ఆమె కుమారుడు రాకేష్,ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కత్తి సుమలత సంపత్ పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగింది.నిన్నటి రోజున ప్రమాణ స్వీకారం అనంతరం డిజిపే సౌండ్ బాక్సులతో మా ఇంటి ముందు మమ్ములను మా కులము పైన డీజే పాటలతో గ్రామ సర్పంచ్ చెలకాని కళ, వారి భర్త రవి, కుమారుడు రాకేష్ వారి అనుచరులు మద్యం మత్తులో ఇష్టా రితినా నాన బూతులు తిడుతూ మా తలుపులను,గేటును తన్నుతూ మా ఇంట్లోకి చొరబడి హత్యాయత్నం చేయడానికి ప్రయత్నం చేశారు.అనంతరం పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో పోలీసు వారు వచ్చి అందర్ని చెదరగొట్టి ఎక్కడి వారు అక్కడ వెళ్లిపోవాలని పోలీసు వారు హెచ్చరించారు. గ్రామ సర్పంచ్ భర్త కొడుకు,వారి కుటుంబ సభ్యుల నుండి మాకు ప్రాణహాని ఉందన్నారు. పోలీసులు తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కత్తి సుమలత సంపత్ తెలిపారు.

సీఎం, డిప్యూటీ సీఎంలకు

## క్షీరాభిషేకం




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 23 :** విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టివాడ సురేష్ మాట్లాడుతూ.. గత పాలకులు విద్యపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారనీ అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నుంచి మొదలుకొని స్కాలర్షిప్ల , హాస్టల్లో సౌకర్యాలు అన్ని మరిచిందనీ విమర్శించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు .ఇందులో భాగంగా ప్రతి జిల్లాకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకువచ్చింది. చదువులో అందరికీ సమానత్వం ఉండాలని లక్ష్యంతో ఈ పాఠశాలలు తీసుకువచ్చింది అన్నారు. అంతేకాకుండా మొన్నటికి మొన్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ని కలిసి విద్య కోసం అధిక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అంటే విద్యపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంత మక్కువ ఉందో అర్థం చేసుకోవచ్చు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసి విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేసింది. మన ఊరు మనబడి అనే పేరుతో నిధులు కేటాయించి ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో పాఠశాలలను దినదినం అభివృద్ధి చేస్తుందన్నారు. పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ అందరికీ అందుబాటులోకి విద్యను తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికీ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా విద్యార్థులకు లోటు రావద్దని ఉద్దేశంతో ఉపకార వేతన బకాయిలు విడుదల చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పోతర్ల ప్రేమ్ కుమార్, వినోద్, విజయభాస్కర్, సాత్విక్, రాజేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం: ప్రిన్సిపాల్ సంధ్యారాణి

**తుంగతుర్తి, డిసెంబర్ 23,(ప్రజా జ్యోతి):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల తుంగతుర్తి పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్షకు జనవరి 21 వరకు ఆన్లైన్లో రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 22 న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు వెబ్ సైట్ https:/ /tgswreis. telangana, https://t gcet. cgg.go v.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి అభినవ యూత్ చేయూత

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
పట్టణ కేంద్రంలోని అభినవ యూత్ ఆధ్వర్యంలో డిఎస్ఎస్ సహకారంతో



పద్మనగర్ రైస్ మిల్లో నివసిస్తున్న మణికంఠ కుటుంబానికి సహాయ సామగ్రిని అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మణికంఠ తండ్రికి కాలు విరిగి సంవత్సరం పాటు మంచానికే పరిమితమవడంతో కుటుంబ పోషణ నిమిత్తం 75 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, మెడికల్ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి సంవత్సరం కాలం పాటు అవసరమైన నిత్యావసరాలు, మందులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## దంతుర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దోటి కుమార్ యాదవ్ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
మండలంలోని దంతుర్ గ్రామానికి నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా



మాజీ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మన్నెం వెంకటరెడ్డి, సర్పంచ్ గోరుగంటి సువర , రవీందర్, గ్రామ ఉపసర్పంచ్ బింగి పూజ శివకుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోదాస్ చిన్న ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు పూర్వ విద్యార్థుల సన్మానం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
మండలంలోని జూలూరు గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాసుల అంజయ్యను అదే గ్రామానికి చెందిన 1983%--%84 ఎస్ఎస్సీ



బ్యాచ్ పూర్వ విద్యార్థుల బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమం మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్యతో పాటు ఉపసర్పంచ్ దాసరి నరసింహను కూడా పూర్వ విద్యార్థులు సన్మానించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేముల వెంకటేష్, పోనమోని బసవయ్య, గౌడల సుధాకర్ గౌడ్, రమణారెడ్డి, లక్ష్మారెడ్డి, కొంగర కృష్ణా రెడ్డి, వరిగంటి ప్రభాకర్, ఎండి సలీం, గోవర్ధన్, అశోక్, దేవేందర్ రెడ్డి, ఎస్. వెంకట్ రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ టాపర్ కు టీఆర్ ఫౌండేషన్ 30వేల ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
విద్యార్థుల ఉన్నత చదువుకు టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



అందించారు. పురపాలక కేంద్రానికి చెందిన కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థి, మండల ఎస్సెస్సీ టాపర్ బొమ్మ జతిన్ కుమార్‌కు కళాశాల విద్యార్థి ఫీజుల కోసం రూ.30,000 చెక్కును టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అవసరమైన వారికి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తడక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథ్, డైరెక్టర్ వంగూరి స్వాతి, టీఆర్ యువసేన అధ్యక్షుడు వల్లందాస్ ప్రవీణ్, నాయకులు పాలాది యాదగిరి, ఆకుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకల పెంపకందారులకు కొండంత అండగా తెలంగాణ ప్రభుత్వం

**కోదాడ టౌన్,డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):**
కోదాడ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉ



చితంగా అందిస్తున్న గొర్రెల నట్టల మందును గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గడ్డం మొగిలి ఇంటి వద్ద ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ దుగ్యాల శేషగిరి బృందం చె గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంబించినారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్క నాటి పరిపాలన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు పాఠశాలలో మధ్యాహ్న భోజన అన్నాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని సూచించారు. అనంతరం



ఆమె మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి నాలుగు దఫాలు జీవాల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల వేస్తారు కావున గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు డబ్బులకు మందులు కొనుక్కొచ్చి నష్టపోవద్దని ప్రభుత్వం అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తహసిల్దార్లు జాప్యం లేకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను జరీ చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
- **కనగల్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ**
- **ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష**
- **పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరతగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి**

నల్గొండ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు తహసిల్దార్లు జాప్యం లేకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను జరీచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందుకుగాను అవసరమైతే ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె ఆర్డిఓ, డిఈఓ లను ఆదేశించారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రి మెట్రిక్ ఉపకార వేతనాల పంపిణీ పై వచ్చిన దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, దరఖాస్తుల శాతాన్ని ఎంపీడీవో, తహసిల్దార్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ధ్రువపత్రాల కారణంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని కుల, ఆదాయ ధ్రువ పత్రాలను జారీ చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, డిఈవో బిక్షపతి లను ఆదేశించారు.
అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరతగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉ





న్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను సైతం వెంటనే చెల్లించాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి పనులు పూర్తికావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను, సిబ్బంది, డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తో పాటు, ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవలు, పరికరాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.
గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,జిల్లా టి బి అధికారి డాక్టర్ కల్యాణ చక్రవర్తి, డిఈఓ బిక్షపతి, తహసిల్దార్ పద్మ ,ఎంపీడీవో వేదం రక్షిత, కనగల్ సర్పంచ్ మురళి గౌడ్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## దివ్యంగుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నల్గొండ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ

**దివ్యాంగుల కోసం మూడు చక్రాల సైకిల్ స్థానంలో బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించేందుకు చర్యలు**

నల్గొండ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి ):
దివ్యంగుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నల్గొండ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ముఖ్యంగా వారికోసం ఇదివరకే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ సొంతంగా కదలలేని దివ్యాంగుల కోసం మూడు చక్రాల సైకిల్ స్థానంలో బ్యాటరీ సహాయంతో నడిచే మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి జిల్లాలోని సుమారు 105 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ ను జిల్లా కలెక్టర్ ఇప్పిస్తున్నారు. ఈనెల 24న ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ వద్ద ఉన్న మహిళా ప్రాంగణంలో ఈసీఐఎల్ సిఎస్ఆర్ నిధుల సహాయంతో జిల్లాలోని 105 మంది



దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ ను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు బాబు, ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, తదితరులు హాజరు కానున్నారు. జిల్లాలో సుమారు 55618 మంది దివ్యాంగులు ఉన్నట్లు అంచనా. వీరందరూ వివిధ వైకల్యాలతో బాధపడుతుండగా, అందులో కదలలేని వారిని గుర్తించి వారికి బ్యాటరీ సాయంతో నడిచే ట్రై సైకిల్ ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించారు. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమంలో, అలాగే వివిధ సమయాలలో తమకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిల్ కావాలని వికలాంగులు కోరిన కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ఈసీఎల్ యాజమాన్యంతో మాట్లాడి పూర్తిగా సి ఎస్ ఆర్ ఫండ్ కింద వీటిని ఏర్పాటు చేయించారు. ఒక్కొక్కటి సుమారు 70 వేల రూపాయల విలువ చేసే మొత్తం 70 లక్షల రూపాయల విలువ కలిగిన 105 బ్యాటరీ ట్రై సైకిల్స్ ను ఈసీఐఎల్ వికలాంగులకు అందించనుంది. ఈ బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ వల్ల దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెరగడమే కాకుండా, వారు జీవనోపాదులను పెంపొందించుకునేందుకు మంచి అవకాశమని చెప్పవచ్చు. కిరాణా షాపు, చిన్నచిన్న షాపుల నిర్వహణ, సామాన్లను తెచ్చుకోవడం, ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి వెళ్లడం వల్ల వారికి ఎంతో చైతన్యం వస్తుందని చెప్పవచ్చు..... ఒకే చోట ఉండడం వల్ల వారి మస్తిష్కంలో ఎప్పుడు చెడు ఆలోచనలతో ఉండడానికి ఆస్కారం ఉంది. అంతేకాక ఈ బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ వల్ల వారిలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందినమే కాకుండా, ఉల్లాసంతో వారు



ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. దీని ద్వారా కొంతమంది దివ్యాంగుల జీవితాలలోనైన వెలుగు నింపవచ్చు. సదరం, ఆధార్ ధ్రువపత్రాలు కలిగి ఉండి గుర్తించిన దివ్యాంగులందరూ ఈ బుధవారం నిర్వహించే శిబిరానికి హాజరు కావచ్చు..... ముఖ్యంగా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుదారులతోపాటు, ప్రభుత్వపరంగా బ్యాటరీ ఆపరేటర్ సైకిల్స్ ఇచ్చినప్పుడు పొందలేకపోయిన వారు, చదువుకునే విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వీటి పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా జిల్లాలోని పలువురు వికలాంగులకు వినికిడి యంత్రాలు, హ్యాండ్ స్టిక్స్, స్టాండ్స్ వంటి దివ్యాంగ పరికరాల ఆవశ్యకత ఎంతో ఉంది. వీటితోపాటు సీనియర్ సిటిజన్ లకు సైతం స్టిక్స్, స్టాండ్లు అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ జిల్లాలోని కొంతమంది దివ్యాంగులకైనా బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ఇవ్వడం వల్ల వారి కాళ్ళ పై వారు బతకడమే కాకుండా, కుటుంబాలకు తోడుగా నిలబడేందుకు ఆస్కారం ఉంది.

## యాదగిరిగుట్ట కొండ క్రింద ఏర్పాటు చేసిన రాజకీయ ఫ్లెక్సీ ల పై టెంపుల్ ఈవో కు వినతి

**యాదగిరిగుట్ట డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**
బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యం లో కొండపైన ఈఓ ఫ్లెక్సీ ల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ కొండ కింద సింహ ద్వారం వద్ద గతం లో ఎలాంటి రాజకీయ పార్టీ ల ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయవద్దు అని ఈఓ అన్ని పార్టీ ల అధ్యక్షులకు నోటీస్ ఇవ్వడం జరిగింది, కానీ అది అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రుల



పర్యటన సందర్భంగా భారీ ఎత్తున గోపురానికి అడ్డంగా ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి భక్తుల మనోభావాలను కించ పరిచే విధంగా ఏర్పాటు చేశారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు ఈఓ కు కనిపించడం లేదా లేక చూసి చూడనట్టు ఉంటున్నారా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నీతులు చెప్పడం కాదు పాటించాలి ఫ్లెక్సీ లు పెట్టడానికి వేరే స్థలం దొరకలేదా ఇలాంటి సిగ్గు మాలిన పని చేసి సమర్థించుకోవడం ఏమిటన్నారు. గతం లో కూడా ఇలానే ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు యాదగిరిగుట్ట దేవస్థానం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కాదు ఇష్టం వచ్చినట్టు చేస్తా అంటే ఊరుకునే ప్రసక్తే లేదు అని హెచ్చరించారు. ఇ కార్యక్రమం లో మండల మాజీ అధ్యక్షులు సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్ర మౌళి , పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, కార్యదర్శులు, ఆలేటి కర , సురేష్, సత్యనారాయణ, సీనియర్ నాయకులు లెంకల పల్లి శ్రీను, రాజీ రెడ్డి,అజయ్, వంశీ, ప్రవీణ్, సాయి, నవీన్, నిఖిల్, మల్లేష్,శ్యామ్ , ప్రవీణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహుని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**యాదగిరిగుట్ట డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):**
యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారిని మంగళ వారం మంత్రి





అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి దర్శించుకున్నారు. వారిని పూర కుంభంతో స్వాగతం పలికారు ఆలయ అర్చకులు.వేదాశీర్వచనం చేసిన వేద పండితులు ఆశీర్వచనము చేశారు.ఈఓ వెంకట్రావు స్వామి వారి చిత్ర పటం మహా లడ్డు ప్రసాదం అందజేశారు.

## ఏసుక్రీస్తు మార్గాన్నిస్మరిస్తూ ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**నార్కట్ పల్లి, డిసెంబర్ 23 ( ప్రజా జ్యోతి ):**
సెమీ క్రిస్మస్ సందర్భంగా నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని మదర్ థెరిసా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు నకిరేకల్



శాసనసభ్యులు వీరేశం హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్, ఎల్లారెడ్డి గూడెం సర్పంచ్ ఇల్లెందుల కిట్టు, ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, మంటిపల్లి శ్రీనివాస్ యాదవ్, గడ్డం పశుపతి పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు

**నూతనకల్.. డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :**
క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే క్రిస్మస్ వేడుకలు



మంగళవారం మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యేసు క్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుంటూ ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా పిల్లలు శాంతాక్లాజ్ వేషధారణలో ఆకట్టుకోగా, కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు క్రిస్మస్ వేడుకలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే విధంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గోరుగంటి శృతిరావు భవాని పావని శృతి జ్యోతి పావని శ్రీలత లక్ష్మి తదితరులున్నారు

# 108 అంబులెన్స్‌పై ఆకస్మిక తనిఖీ

- వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- మెడికల్ టెక్నీషియన్ కూడలి నారాయణ పైలట్ తరుణ్ కృష్ణను అభినందించిన మేనేజర్ జనార్ధన్



బాన్సువాడ ఆర్సీ / పొతంగల్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) పొతంగల్ గ్రామంలో సేవలందిస్తున్న 108 అత్యవసర అంబులెన్స్‌ను మంగళవారం ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ (ఈఎంఈ స్వరాజ్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందుల నిల్వలు, కాలపరిమితి ముగిసిన ఔషధాలపై ప్రత్యేకంగా పరిశీలన నిర్వహించారు. అంబులెన్స్ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన, పరికరాల పనితీరు, ఎమర్జెన్సీ సేవల నిర్వహణ తీరును సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో సేవలందించే విధానంపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కూడలి నారాయణ, అంబులెన్స్ పైలెట్ తరుణ్ కృష్ణ పాల్గొన్నారు. సిబ్బంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పొతంగల్ ప్రాంత ప్రజలకు అంబులెన్స్ సేవలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, 108 అంబులెన్స్ సేవలను ప్రజలు ఉచితంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌ను వినియోగించి సకాలంలో వైద్యం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# జాతీయ రైతు దినోత్సవం

- సర్పంచ్ బండి ప్రవీణ్





రామారెడ్డి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా రైతులతో కలిసిన రైతు బిడ్డ గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్ రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి దేశానికి ఐదవ ప్రధానమంత్రి ఆ సేవలు అందించిన చౌదరి చరణ్ సింగ్ జయంతి సేవలను స్మరించుకుంటూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల పై రైతులు అవగాహనను పెంచుకోవాలని కోరారు. రైతుల సమస్యలు, అవసరాలపై చర్చించి, వాటి పరిష్కారానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉత్తమ రైతుల సేవలను గుర్తు చేసుకుని, వారిని అభినందించారు. యువత వ్యవసాయ రంగంపై ఆసక్తి చూపుతూ దేశ అభివృద్ధిలో రైతులకు కృషిని పెంచాలని కోరారు. యువత వ్యవసాయం వైపు ఆకర్షితులై, రైతులకు సహకరించాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ పిప్పిరి లింబాద్రి, చింతకుంట భాస్కర్, గ్రామ పెద్దలు గాండ్ల నరసింహులు, రైతులు ఒంటరి ప్రతాపరెడ్డి, కాటం నర్సయ్య, రవి, యువత సౌడం నవీన్, రమేష్. గ్రామ సెక్రటరీ ప్రశాంత్, సిబ్బంది శ్రీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ కార్యక్రమం





రాజంపేట డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమంను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బందితో పాటు సుమారు 45 మంది మహిళలు పాల్గొని తమ అనారోగ్య సమస్యలను వైద్యురాలికి వివరించారు. మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి, 36 మంది మహిళలకు మందులు అందజేశారు. అదేవిధంగా మండలంలో ప్రత్యేక విద్యా సేవల కార్యక్రమంలో భాగంగా రాజంపేటలోని కేజీబీవీ బాలికల హాస్టల్‌లో కంటి చూపు పరిశీలన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. హరికిషన్ రావు, బాలల ఆరోగ్య విభాగ వైద్యుడు డాక్టర్ హరీష్, తాడ్వాయి వైద్య అధికారి, సూపర్వైజర్ మంజూర్, ఎఎన్ఎంలు సబితా, స్వప్న, నీరజ, సూపర్వైజర్లు మొహమ్మద్ మంజూర్, గంగమణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహించిన వారి పై చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 23. (ప్రజాజ్యోతి) ఎం ఈ వో లు, ఉపాధ్యాయులు విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఎంఈఓ లు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధులకు సెలవు పెట్టకుండా సెలవు అప్రూవల్ చేయకుండా గైర్హాజరయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ లో ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు కచ్చితంగా మెరుగు పడాలని ఆయన ఆదేశించారు 20% కంటే ఎక్కువగా ఒకరోజు లీవ్ లో గాని ఆప్షన్ లో గానీ ఉండకూడదని ఈ విషయంలో మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అందుకుగాను ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏం ఈ వో లను ఆదేశించారు.ముఖ్యంగా జిల్లాలో ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరులో, పదవ తరగతి పరీక్షలలో వెనుకబడిన జుక్కల్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి, యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఇందుకు గాను జుక్కల్ కోసం ఒక విద్యాశాఖ కు చెందిన ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన సూచించారు.ప్రత్యేక తరగతుల ఫోటోలను తనకు షేర్ చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా తరచూ రోడ్ ప్రమాదాలలో విద్యార్థులు గాయపడుతుండడం పై ఆయన ఆందోళన వ్యక్త చేశారు.వ విద్యార్థుల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఆటో లలో 6 గురు విద్యార్థుల కంటె ఎక్కువ మంది విద్యార్థులను పంపవద్దని , ఈ విషయం లో తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అవసరమైన చోట బాలికలకు శౌచాలయలను నిర్మాణ చేపట్టాలని, భవిత సెంటర్ ల నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశం లో డీఈవో రాజు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అతి చిన్న వయసులో సర్పంచ్‌గా బాధ్యతలు

- సమస్యల పరిష్కారంలో దూసుకుపోతున్న అరిగే ధర్మతేజ







బాన్సువాడ బీర్కూర్ ఆర్సీ, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) పేరు కోసం పదవులు ఆశించే వారు చాలామంది ఉంటారు. కానీ సేవే లక్ష్యంగా ప్రజల మధ్య ఉండి పనిచేసే నాయకులు అరుదు. అలాంటి నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారు బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ. ఇప్పటివరకు బీర్కూర్ గ్రామపంచాయతీలో అతి చిన్న వయసులో సర్పంచ్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన ధర్మతేజ, తనదైన శైలిలో పాలన సాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే గ్రామ సమస్యలపై దృష్టి సారించిన ఆయన, బీర్కూర్‌లోని గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మైనారిటీ స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆరాతీశారు ,పారిశుద్ధ్యం, మురికి కాలువలు, తాగునీటి సమస్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడికక్కడే సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార చర్యలు చేపడుతున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకుంటూ, అధికారులూ, నాయకుల సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుతున్న ధర్మతేజ పనితీరుపై గ్రామ ప్రజానీకం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం బీర్కూర్ గ్రామంలో అన్ని వర్గాల ప్రజల దృష్టి సర్పంచ్ అరిగే ధర్మతేజ వైపే నిలిచింది.ఈ సందర్భంగా ప్రజా జ్యోతి బాన్సువాడ ప్రతినిధితో మాట్లాడిన సర్పంచ్ అరిగే ధర్మతేజ,"ఇది నా సేవా ప్రయాణానికి ఆరంభం మాత్రమే. రాబోయే ఐదేళ్లపాటు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాను. గ్రామ ప్రజలు ఏ సమస్య ఉన్నా నిర్భయంగా నా దృష్టికి తీసుకురావాలి" అని తెలిపారు.యువత ఉత్సాహం, సేవాభావంతో ముందుకు సాగుతున్న అరిగే ధర్మతేజ నాయకత్వం బీర్కూర్ గ్రామ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేయనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేష్ పంతులు నారాయణ బాలరాజు ఖజామీయా శివ రమేష్ భవాని సింగ్ సంతోష్ శ్రీకాంత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మీడియా అక్రిడేషన్ కొత్త రూల్స్ 2025తో చిన్న పత్రికల జర్నలిస్టులకు తీవ్ర నష్టం

- కార్పోరేట్ వత్తాసు పలికే జీవో 252 ను వెంటనే సవరించాలి
- తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న
- అన్ని జర్నలిస్టు సంఘాలు ఐక్యమత్యంతో ఖండించాలి



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం జారీచేసినతెలంగాణ మీడియా అక్రిడిటేషన్ కొత్త రూల్స్-2025' తో రాష్ట్రంలోని మీడియం చిన్న పత్రికల లో పనిచేసే జర్నలిస్టులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం సోమవారం జారీ చేసిన జీవో 252 తప్పుల తడకగా, జర్నలిస్టులకు అన్యాయం జరిగేటట్టు ఉదని, ఈ జీవోను పూర్తిగా మరోసారి సమీక్షించి సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు చేసి మెజారిటీ జర్నలిస్టులకు కీడు చేసేదిగా ఉందని, పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి సోమవారం ప్రభుత్వం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239 కంటే ఈ జీవో అధ్వాన్నంగా ఉందని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని ఈ జీవోను రద్దు చేయాలని, లేదంటే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ జీవోను వెంటనే సవరించాలని, అందుకోసం రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాలని ఐక్యమత్యంతో పోరాటం చేయాలని అయన ప్రధాన జర్నలిస్టు సంఘాల నాయకులను కోరారు.

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్





రెంజల్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలలను మంగళవారం రోజున సర్పంచ్ లచ్చావర్ సుహాసిని నితిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఉపాధ్యాయులకు పాఠశాలలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుకుగాను పాఠశాల సిబ్బంది మరుగుదొడ్ల సమస్య ఉందని సర్పంచ్కు తెలియపరిచారు. అందుకు సర్పంచ్ సుహాసిని సానుకూలంగా స్పందించి మరుగుదొడ్ల సమస్యకు వెంటనే తగిన పరిష్కారం చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ఆమె కొద్దిసేపు ముచ్చటించి ఉపాధ్యాయులు సమయపాలనకు వస్తున్నారా నాణ్యమైన విద్యను అందిస్తున్నారా అని ఆరా తీశారు. ముఖ్యంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ,వార్డ్ మెంబర్లు అశోక్, గ్రామస్తులు గోపి కృష్ణ, అనిల్, సంతోష్, మారుతీ, మధు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాపూర్ విద్యార్థులు పొలాల్ల సందర్శన



మాక్లూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నాపూర్ విద్యార్థులను ఉపాధ్యాయులు వ్యవసాయ క్షేత్రానికి క్షేత్ర పర్యటనకు తీసుకువెళ్లారు. అక్కడ పనిచేస్తున్న రైతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు పండించే పంటలు ఏమిటి, వాటికి ఎలాంటి ఎరువులు అందిస్తున్నారు. పంట పండించడంలో ఎలాంటి మెలకువలు పాటిస్తున్నారు. వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అనేటువంటి విషయాలను విద్యార్థులు అడిగి తెలుసుకోవడం జరిగింది. దీని ద్వారా రైతులు పడే కష్టనష్టాలు అందులో ఉన్న ఇబ్బందులు విద్యార్థులు అర్థం చేసుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రమణాచారి, 8, 9 వ తరగతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



నాగిరెడ్డిపేట్.డిసెంబర్23(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పిడి సబాత్ కృష్ణ తెలిపారు.అక్టోబర్ నెలలో బీర్కూర్ లో జరిగిన జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో పాఠశాలకు చెందిన వెన్నెల, మనుశ్రీ, విష్ణువర్ధన్, దుర్గయ్యలు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఈ నెల 25నుండి27 వరకు మహబూబాద్ జిల్లాలోని జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి, పీడీ సబ్బాత్ కృష్ణ అభినందించారు.

# ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ





రామారెడ్డి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో గొర్రెలు మేకలకి ఉచిత నటల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ చేతుల మీదుగా ఉప సర్పంచ్ నవీన్, పశువైద్య అధికారి రామచందర్ నటల మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారి రామచంద్ర మాట్లాడుతూఈనెల23.12.25 నుండి 31.12.25 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో గొర్రెలు మరియు మేకలకి ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాలుగొర్రెలు మరియు మేకల పెంపకం దారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నట్టల మందుల యొక్క అవశ్యకతను తెలియచేసినారు. కార్యక్రమంలో 2150 జీవాలకు మందులు వేయడం జరిగింది. పశువైద్య సిబ్బంది ఎమ్మెస్ రావు, నారాయణ, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు





రామారెడ్డి డిసెంబర్ 23(ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దక్షిణ కాశీగా పిలవబడుతున్న పుణ్యక్షేత్రం, స్వామివారికి మంగళవారం సందర్భంగా భక్తులు పూలమాలలతో, గుమ్మడికాయలతో దీపజ్యోతులను వెలిగించి ముక్కులు చెల్లించుకున్నారు.తదుపరి ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి ప్రభు గుప్తా, పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీ కృష్ణ శర్మ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, శ్యామ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో చెలగాటమాడుతున్న
# విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి
### - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తురెడ్డి



**నారాయణఖేడ్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండలంలోని ఓ ప్రైవేటు సంపంగి ఫామ్ ల్యాండ్ యాజమాన్యం తమ స్వార్థం కోసం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఎముకలు కొరుకుతున్న చలిలో కూర్చోబెట్టి సమావేశం పెట్టడం సమంజసం కాదని ఏఐఎస్ఎఫ్ నాయకులు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ... %ొ% నియోజకవర్గంలోని 30 పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు ఇస్తామని ఆశ చూపి పాఠశాల అనంతరం అడవి ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్ వెంచర్ లోకి తీసుకెళ్లి రాత్రి 11 గంటల వరకు కూర్చోబెట్టుకొని ఒకవైపు చలికి వణుకుతున్న పట్టించుకోకుండా తమ సమావేశం పూర్తయ్యే వరకు వేదికను విద్యార్థులతో నింపి తీవ్ర ఇబ్బందులకు గురి చేసినటువంటి ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకెళ్లి కూర్చోబెట్టడం సమంజసం కాదన్నారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేపట్టి అందులో ఉన్నటువంటి ఉపాధ్యాయులు మరియు ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులను విధుల నుంచి తొలగించి వెంచర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై డిఇఓ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అశోక్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

- పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి
- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మహిపాల్






**జహీరాబాద్, డిసెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )** ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ ఏరియా మహాసభలు జహీరాబాద్ నగర కేంద్రంలోని శ్రామిక్ భవన్ లో నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలు గల పతాకాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్ ఆవిష్కరించారు. తదనంతరం మహాసభ ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగావిద్యార్థులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలోకి మతోన్మాద భావాజాలను చొప్పించే ప్రయత్నం చేస్తుందని అటువంటి మతతత్వ భావజాలానికి మతతత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడుతూ శాస్త్రీయ విద్యావిధానానికై భవిష్యత్తు పోరాటాలు చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఇవ్వవలసి నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసే విధంగా ఉందని విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి విద్యార్థు లు ఉన్నత చదువులు చదువుకోకుండా చదువులను మధ్యలోనే ఆపేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని నిమ్న వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సి వస్తుందేమో అన్న భయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని అన్నారు. ప్రభుత్వం ఇదే విధానాలు అమలు చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి పోరాటా లలో భాగస్వాములు అవ్వడం కోసం విద్యార్థి లోకమంతా కదిలి రావాలని తెలియజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులు వినయ్, సందీప్ ఉపాధ్యక్షుడు సాయి గౌడ్, కోటిరెడ్డి, రిషి, శివ సాయ కార్యదర్శులు రాజా వర్ధన్, పండు, శివ, గుర్నాథ్ , శివ కమిటీ సభ్యులు దేవ, ప్రేమ్, శంకర్, హరీష్, వసంత్, నవీన్, నవీన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
# బోల్తా తృటిలో తప్పిన పెను ప్రమాదం





**జహీరాబాద్, డిసెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహీర్ మండలం కోహీర్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారి 65 సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం సంభవించింది ముంబై నుంచి హైదరాబాద్ వెళ్తున్న డాల్ఫిన్ ట్రావెల్స్ బస్సు మరో వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో అదుపు తప్పి రోడ్డు పక్కన లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న టోల్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని పోలీసులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. బస్సులోని ప్రయాణికులను అత్యవసర ద్వారం గుండా సురక్షితంగా బయటకు తీశారు. ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. దీంతో ప్రయాణికులు టోల్ ప్లాజా సిబ్బందిని మరియు పోలీసులను అభినందించారు. ఈ ప్రమాదంలో ఇలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాబట్టి ఇకనైనా రవాణా శాఖ సిబ్బంది ట్రావెల్స్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలి ప్రయాణికులు ప్రయాణించాల్సిన బస్సులో సరుకుల అధిక లోడ్ రవాణా చేయడం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరిగి నప్పుడు తూతూ మంత్రంగా అధికారులు తనిఖీలు చేపట్టి వదిలేస్తున్నారు దీనిపై పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి కోర్యారు.

# కామన్ డైట్ మెనూ పాటించాలి
### - జిల్లా కలెక్టర్ హైమావతి





**చిన్నకోడూరు, డిసెంబర్23,(ప్రజా జ్యోతి):-** పిల్లలకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ హైమావతి కస్తూరి పల్లి పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ సంవత్సరం నుండి ప్రారంభమైన ప్లే స్కూలును సందర్శించి ఆటవస్తువులను పరిశీలించి ఎలా ఉన్నాయి బాగా ఆడుకుంటున్నారా అంటూ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల ఆవరణలో జామ, బత్తాయిలాంటి పండ్ల చెట్లను నాటాలని సూచించారు. ప్రతిరోజు వార్తాపత్రికలను చదవాలని, ఆటలు బాగా ఆడాలని విద్యార్థులకు సూచించారు. గ్రామంలోని పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాల వాతావరణాన్ని కార్పొరేట్ స్థాయిలో తీర్చిద్దిన ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డిని అభినందించారు. పాఠశాలకు అదనపు తరగతి గదులు కావాలని ఉపాధ్యాయులు కోరగా తప్పకుండా మంజూరు చేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# మీ డబ్బు.. మీ హక్కును సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
### - ఐడీఓసీలో మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమం - హాజరైన వివిధ బ్యాంకుల, ఎల్ఐసీ ప్రతినిధులు











**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 23:** మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు పిలుపు ఇచ్చారు.క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు.. మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాలో 1,65,053 అకౌంట్లలో 21,32 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు.బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రజలకు తెలియజే యాలని సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలు అందించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్23-12-2025 చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సైట్ **(https://udgam.rbi.org.in)** ద్వారా పొందొచ్చని తెలిపారు. వివిధ బ్యాంకు లలో ఉన్న ఖాతాదారులకు ఈరోజు %ాదీ×% నుంచి 2.07 కోట్ల రూపాయలు,యూనియన్ బ్యాంక్ 1.05 కోట్ల రూపాయల పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, డీజీఎం ఎస్బిఐ ఏవో భువనేశ్వరి, గోపాల కృష్ణన్, డిజియం ఎస్బిఐ నీలాక్షి సింగ్ , ఏజీఎం ఎస్ఎల్బీసీ శ్రీహరి, ఏజీఎం యూబీఐ శ్రీనివాస్, ఎస్బిఐ ఆర్. యం మారుతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతా నియమాలు వాహనదారులు,
# పాదచారులు కచ్చితంగా పాటించాల్సిన నియమాలు
### - సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్



**కల్హే ర్. 23. డిసెంబర్ ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగడం కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వాటి గురించి తెలుసుకోవడం మన కర్తవ్యమని తెలిపారు. వాటిలో ముఖ్యమైనవి: 1)వేగ పరిమితి పాటించడం, 2)హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, 3)డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకపోవడం, 4)ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, 5)మద్యపానం చేసి డ్రైవ్ చేయకుండా ఉండటం, మరియు 6) ఫుట్పాత్‌లు లేని చోట రోడ్డుకు కుడివైపు నడవడం వంటివి ముఖ్యమైనవి, ఇవి ప్రమాదాలను నివారించి అందరినీ సురక్షితంగా ఉంచుతాయి.

**డ్రైవర్ల కోసం నియమాలు:**

(1)వేగ పరిమితి: ఎల్లప్పుడూ వేగ పరిమితిని పాటించాలి, ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, పాఠశాలల వద్ద నెమ్మదిగా నడపాలి.(2)హెల్మెట్/సీట్‌బెల్ట్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో సీట్‌బెల్ట్ కట్టుకోవాలి.(3)మొబైల్ వాడకం: డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ వాడటం, మాట్లాడటం చేయకూడదు. (4)మద్యపానం: మద్యం సేవించి వాహనం నడపకూడదు (డ్రింక %ఖఅం% డ్రైవ్).(5)ఏకాగ్రత: డ్రైవింగ్ చేసేటప్పుడు పరధ్యానంగా ఉండకుండా, రోడ్డుపై పూర్తి ఏకాగ్రతతో ఉండాలి.(6)పత్రాలు: డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటివి తప్పనిసరిగా కలిగి ఉండాలి. పాదచారుల కోసం నియమాలు :(1)ఫుట్‌పాత్: ఎల్లప్పుడూ ఫుట్‌పాత్ పైనే నడవాలి, ఫుట్‌పాత్ లేకపోతే రోడ్డుకు కుడివైపు నడవాలి.(2)రోడ్డు దాటడం: జీబ్రా క్రాసింగ్, సబ్‌వేలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల వద్ద మాత్రమే రోడ్డు దాటాలి.(3)చూసి దాటాలి: రోడ్డు దాటే ముందు కుడి, ఎడమ, మళ్ళీ కుడి వైపు చూసి, వాహనాలు లేనప్పుడు మాత్రమే దాటాలి. (4)నిరీక్షణ: పార్క్ చేసిన వాహనాల మధ్యలో నుంచి రోడ్డు దాటేటప్పుడు, వాహనం ముందు నుంచి కాకుండా, పక్క నుంచి చూస్తూ దాటాలి.

**సాధారణ నియమాలు:**

ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు సైన్ బోర్డులను పాటించాలి. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే, అవతలి వారు ఎలా డ్రైవ్ చేస్తారో ఊహించి జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను పాటించడం తమ బాధ్యతగా భావించాలి.

### తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)
# ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల ధర్నా.. యూనియన్ అధ్యక్షురాలు కవిత
### - కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ జెహోభా కమ్యూనిటీ మెమొరండం సమర్పణ





**కల్హే ర్. 23. డిసెంబర్ ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని ధర్నా నిర్వహించారు. ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు అయిన కవిత మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యాయని తక్షణం తమ డిమాండ్లను ఆమోదించాలని ఆశ వర్కర్లు ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో లెప్రసి సర్వే చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఆశాలను ఆదేశిస్తున్నారు. ప్రజలకు సేవలు అందించడానికి ఆశా వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నారనీ తెలియజేస్తున్నాము. కానీ వస్తున్న సమస్య ఏమిటంటే లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తారా? లేదా? అనేది. అత్యధిక జిల్లాల్లో మెడికల్ అధికారులు సర్వేకు సంబంధించిన అదనపు డబ్బులపైన స్పష్టత ఇవ్వట్లేదు. సర్వేకు డబ్బులు లేవని అంటున్నారు. కొన్ని జిల్లాల్లో మాకు డబ్బులు చెల్లించాలని పై నుండి అదేశాలు రాలేదని అధికారులు అంటున్నారు. మరికొన్ని జిల్లాల్లో మీరైతే సర్వే చేయండి తర్వాత చూస్తామని అంటున్నారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా జిల్లా అధికారులు స్పష్టత లేని సమాధానాలు చెప్తున్నారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం లెప్రసీ సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా ఆశాలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని, అదనపు డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తున్నదని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంలో లెప్రసీ సర్వేకు అదనపు డబ్బులు చెల్లింపు కోసం పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చింది. పోరాటం సందర్భంగా లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తామని అంతకుముందు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లిస్తామని రాష్ట్ర అధికారులు గతంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ అంశాలకు భిన్నంగా మళ్ళీ సమస్యలను సృష్టించడం, ఆశాలను గందరగోళం చేయడం సమంజసం కాదు. నేటికీ ఆశాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఫిక్సిడ్ వేతనం నిర్ణయం చేయలేదు. పని భారం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని పారితోషికాలతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18,000/- లు నిర్ణయం చేసి ఆశాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. దీనికి భిన్నంగా ప్రభుత్వం అదనంగా చెల్లించే డబ్బులు కూడా ఎగ్గొట్టాలని చూడటం అన్యాయం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలక్షన్ డ్యూటీ లు చేసిన ఆశాలకు అత్యధిక జిల్లాల్లో డబ్బులు ఇంకా చెల్లించలేదు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఫిక్సిడ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని కోరుతున్నాము. కావున పై సమస్యలు పరిశీలించి ఈ క్రింది డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరుతున్నాము. డిమాండ్స్ : . డిసెంబర్ లో చేసే లెప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలి. మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో వున్న లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలి. . పెండింగ్లో వున్న పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలి. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. కేంద్రం పెంచిన పారితోషికాలను రాష్ట్ర ప్రభుత్వం యదావిధిగా అమలు చేయాలి.. 2021 జూలై నుండి డిశంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి.. ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలి. . గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న, 2025 సెప్టెంబర్ 1న, జూలై 30న డిశంబర్ 10న రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50ఉత్తర్వులు జారీ చేయాలి వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి డిశంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు త్తర్వులు జారీ చేయాలి.డిశంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం , తదితర టార్గెట్సు రద్దు చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి.ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.. ఆశాలకు పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి.. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్ రూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలి. ఆశాలకు పని భారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు.. ఆశాలకు రక్షణ కల్పించాలి. డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలి. ఆశ కార్యకర్తల ధర్నాలో కమ్మరి భాగ్యలక్ష్మి. సంతోష. అనసూయ మేరీ. తదితర ఆశా కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు.

# అన్నమయ్య పదార్చన తందనాన స్వరార్చన

**- ఘనంగా అంతర్జాతీయ సంగీత పోటీల గ్రాండ్ ఫైనల్స్**



Pujya Sri Sri Chinna Jeeyar Swamy Varu, Presented, at Grand Finals of "TANDANANA – Annamacharya International Music Competition 2025" were held at Annamacharya Bhavana Vahini (ABV), Near HITEX, Hyderabad.

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** పదకవితా పితామహుడి సంకీర్తనలు నేటి తరం గళంలో నవ రాగాలై ప్రతిధ్వనించాయి. భక్తి భావం పరిమళించిన వేదికపై తందనాన – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు 2025' గ్రాండ్ ఫైనల్స్ అంగరంగ వైభవంగా సాగాయి. హైటెక్స్ సమీపంలోని అన్నమా



చార్య భావన వాహిని (ఏబీవీ) ప్రాంగణం ఒక దివ్య క్షేత్రాన్ని తలపించింది. పద్మశ్రీ డాక్టర్ శోభారాజు ఆశయం ప్రతి స్వరంలోనూ ప్రతిబింబించింది. చిన్న జీయర్ స్వామి దివ్య ఆశీస్సులతో సినీ సంగీత దిగ్గజాల సమక్షంలో ఘనంగా ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి పూజ్య చిన్న జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, నేపథ్య గాయకులు సునీత ఉపద్రష్ట, గాయత్రి ఉన్నారు. అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపకులు, అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ శోభారాజు తాళ్లపాక అన్నమాచార్య దివ్య సంకీర్తనలను ప్రపంచవ్యాప్తం చేయాలన్న ఆమె జీవిత లక్ష్యంలో భాగంగా సాగింది. ఈ కార్యక్రమానికి 500కు పైగా సంగీత ప్రియులు హాజరయ్యారు. గ్రాండ్ ఫైనల్స్‌లో వివిధ విభాగాలలో విజేతలు.. సబ్ జూనియర్ (6 సంవత్స రాల లోపు) విభాగంలో భట్టిప్రోలు మేఘన,తందనాన 2025'కు ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. వివిధ దేశాలు, వివిధ వయస్సుల వారు పాల్గొనడంతో 700కు పైగా ఆడిషన్లు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రేయస్ మీడియా ఈవెంట్ పార్ట్‌నర్‌గా, ఈవెంట్ నీడ్జ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌గా వ్యవహరించాయి. ఈ పోటీని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాయి. తెలుగు టైమ్స్ ఎడిటర్,సీఈఓ వెంకట సుబ్బారావు చెన్నూరి చీఫ్ అడ్వైజర్‌గా వ్యవహరించారు. ఈవెంట్ నీడ్జ్ ఎండీ, సీఈఓ జ్యోత్స్న కొంపల్లి ప్రోగ్రాం డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అన్నమాచార్య సంకీర్తనలకు అంకితమైన ప్రముఖ అంతర్జాతీయ వేదికగా తందనాన'కు ఉన్న విశిష్ట స్థాయిని ఈ కార్యక్రమం మరోసారి ధృవీకరించింది. విజేతలకు అందజేయనున్న స్వర్ణ పతకాలను మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసింది. ఈ కార్యక్రమాన్ని అన్నమాచార్య భావన వాహిని, ఈటీవీ లైఫ్ స్పిరిచువల్ సంయుక్తంగా,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సహకారంతో జరిగాయి.

# పారిశుధ్య పనుల్లో నిమగ్నమైన సర్పంచ్





- అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్య వ్యవస్థ
- అంతర్గత రోడ్లు ఆహ్లాదకరంగా కనిపియాలి
- కార్మికులను అందరు గౌరవించాలి
- గ్రామ సర్పంచ్ కస్తూరి పల్లి పరుశురాం

**తాండూరు డిసెంబర్ 23 ప్రజాజ్యోతి :** గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న మరుసటి రోజు నుంచే గ్రామంలో అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యపు వ్యవస్థను చక్కదిద్దేపనిలో గ్రామ సర్పంచు కస్తూరిపల్లి పరశురాం నిమగ్నమయ్యారు. తాండూరు మండలం సిరిగిరి పేట్ గ్రామంలోని అన్ని వార్డులలో ఉన్న అంతర్గత రోడ్లపై మురుగునీరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డట్లు చెప్పారు. గ్రామంలోని ఒకటవ వార్డు తెలుగు గడ్డ ప్రాంతంలో గల దర్గా ముందరి భాగంలో మురుగునీటి కాలువలో చెత్తా చెదారంతో నిండిపోయి రోడ్డుపైన మురుగు నీరు అస్తవ్యస్తంగా పారుతున్నట్లు చెప్పారు. దీంతో ఆ ప్రాంతంలో పందులు చేరి మరింత చిందర వందరగా చేయడంతో దోమలు ఈగలు పెరిగిపోయి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని గుర్తు చేశారు. ఇన్నాళ్లపాటు ఒక లెక్క ఇక ముందు మరో లెక్క అన్నట్లు తన పాలనతో మార్పు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నానని చెప్పారు. గ్రామంలోని అంతర్గత రోడ్లన్నీ సుందరీ కరణగా కనిపించాలన్నదే తన ముందున్న లక్ష్యం అన్నారు. గ్రామంలోని పరిశుద్ధ వ్యవస్థ పైన పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని కూడా అందరూ గౌరవించాలని ప్రజలకు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యపు వ్యవస్థను చక్కదిద్దడంలో ముఖ్యపాత్ర పోషించేది కూడా కార్మికులే అనేది గుర్తించుకోవాలన్నారు. అవసరమైన మేరకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని గుర్తు చేశారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ టి పప్పి, వార్డు సభ్యుడు ఇస్మాయిల్, వార్డు ప్రజలు ఉన్నారు.

# ఏసు క్రీస్తు ప్రభువు శాంతికి చిహ్నం

**- ఘనంగా క్రిస్టమస్ సెలబ్రేషన్ - భారీగా తరలివచ్చిన క్రైస్తవులు**
**- అన్ని మతాలకు సమాన అవకాశాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యేను సన్మానించిన క్రైస్తవులు**
**- పండుగకు ముందు రోజే ప్రభుత్వం ద్వారా సామూహిక విందు - తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**







**తాండూరు డిసెంబర్ 23 ప్రజాజ్యోతి :** ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అత్యంత పవిత్రమైనది క్రిస్మస్ పండుగ అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు ప్రాధాన్యత ఇచ్చిన విధంగానే తాండూరు నియోజక వర్గంలో ని క్రైస్తవులకు కూడా క్రిస్మస్ పండుగ సెలబ్రేషన్ చేయడం కోసం ప్రత్యేక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని మెట్రో ప్యాలెస్‌లో స్థానిక అధికారుల సమక్షంలో ప్రభుత్వపరంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25న జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నేడు ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన సామూహిక విందు కార్యక్రమం ద్వారా అందరితో సన్నిహిత సంబంధం కనబడుతుంది అన్నారు. అలాగే తాండూరు నియోజకవర్గం లోని క్రైస్తవ సోదరి, సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ప్రజలు జరుపుకునే పండుగలలో క్రిస్మస్ పండుగ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు సూచన సూచించిన మార్గం ఎంతో మనశ్శాంతిని ఇస్తుందన్నారు. శాంతి మార్గాన్ని ఎంచుకున్న లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రభువు జన్మించిన ఈ మాసం ఎంతో పవిత్రంగా కనిపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు తహసీల్దార్ తార సింగ్,తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు దార సింగ్,క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ అంకిత్ అనురాగ్, పలువురు పాస్టర్లు ప్రజాప్రతినిధులు క్రైస్తవులు పాల్గొన్నారు.

# పుట్టపహాడ్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం





**కులకచర్ల, డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** ప్రాథమిక పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుజ నాయక్, గ్రామ సర్పంచ్ బోయిని అంజలయ్య మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న మన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా, ఆయన గణిత రంగానికి చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా భారతదేశంలో ఈ దినోత్సవాన్ని 2012 నుండి అధికారికంగా జరుపుకోవడం ప్రారంభించారు అని తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ సంఖ్యా సిద్ధాంతం, గణిత విశ్లేషణ, మరియు ఇతర రంగాలలో గణనీయమైన కృషి చేశారని, ఇది గణిత శాస్త్రంలో విప్లవాత్మక మార్పులకు దారితీసిందాని. ఆయన జీవితం, విజయాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సర్పంచ్ బోయిని అంజలయ్య అరటి పళ్ళు పంపిణీ చేశారు గణిత మేళా నిర్వహించారు విద్యార్థులు ప్రాజెక్టు వర్క్ తయారుచేసి గణిత మేళాలో పాల్గొని తమ తమ ప్రాజెక్టు వర్క్ ను ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపాధ్యాయులు.బి వెంకటయ్య,వెంకటేష్, సతీష్ వార్డు మెంబర్లు సంగారమోని మారుతి,బేతి బిక్షపతి, కారోబార్ రాములు, మన్సూర్, యువకులు నవీన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత నట్టాల నివారణ మందులు వేసిన వశవైద్యాధికారి డాక్టర్ గీత





**మోమిన్ పెట్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి) :** పశువులకు రోగాల బారిన పడకుండా జీవాలను రక్షించుకోవాలని ప్రభుత్వం ఇస్తున్న ఉచిత నట్టల నివారణ మందులు వేయాలని పశు వైద్యాధికారి గీత పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని చీమల దరి వెనుక తల చంద్రంపల్లి మురంగపల్లి మేక వనం పల్లి గ్రామాలలో మేకలకు గొర్రెలకు ఉచిత నటన నివారణ మందుల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పెంచుతున్న జీవాలకు గొర్రెలు మేకలు ఆవులు ఎడ్లు బార్లు జీవాలకు నట్టల నివారణ మందులు వేయాలని అన్నారు రైతులు పశువులకు సరియైన శ్రద్ధ తీసుకొని పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మోరంగపల్లి నూతన సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అరుణ పిచ్చయ్య పశు వైద్యాది శివ కుమార్ కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న లెప్రసి సర్వే పల్స్ పోలియో సర్పంచ్ ఎన్నికలలో డ్యూటీ చేసిన డబ్బులు వెంటనే విడుదల చేయాలి

**ఆసుపత్రులలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలి మల్కయ్య డిమాండ**



**యాలాల్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** యాలాల:తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే పల్స్ పోలియో సర్పంచ్ ఎన్నికలలో డ్యూటీ చేసిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని,ఆన్లైన్ సర్వే పని వెంటనే రద్దు చేయాలి ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశాలకు ప్రత్యేక విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు. యాలాల మండల కేంద్రం లో పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెండింగ్ లో ఉన్న లేప్రసి సర్వే పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ చేసిన ఆశ వర్కర్స్ కు డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ 2022 నుండి 2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం లెప్రసీ సర్వే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో కూడా జిల్లాలోని ఆశా కార్యకర్తల చేత 15 రోజులపాటు సర్వే చేయించారని తెలిపారు. సర్వే చేసినందుకుగాను ప్రభుత్వం రోజుకు ఒక ఆశా కార్యకర్తకు 70 రూపాయలు చొప్పున చెల్లిస్తామని చెప్పిందని అన్నారు. కానీ సర్వే పూర్తయి సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు డబ్బులు విడుదల చేయలేదని అన్నారు. ఈ విధంగా వికారాబాద్ జిల్లాలోని 20 మండలం లో ఆశా కార్యకర్తలకు ఒక్కొక్కరికి రోజుకు 70 రూపాయలు చొప్పున 15 రోజులకు గాను 1050 రూపాయలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అసలే ఫిక్స్ డ్ వేతనాలు లేక అదనపు పని భారాలతో ఇబ్బంది పడుతున్న ఆశా కార్యకర్తలను,ప్రభుత్వం పని చేయించుకుని పారితోషకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు. కావున తక్షణమే ఆశా కార్యకర్తలకు పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే నగదును వెంటనే వారికి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలను డెలివరీ కేసులు తీసుకొచ్చిన సందర్భంగా ఆశా కార్యకర్తలకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులు కేటాయించలేదని తెలిపారు. విశ్రాంతి గదులు లేకపోవడం కొన్ని సందర్భాలలో డెలివరీల కోసం వచ్చిన ఆశా కార్యకర్తలు రెండు నుండి మూడు రోజుల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉండవలసి వస్తుందని,ఆ సందర్భంగా ఆశా కార్యకర్తలు వసతి కోసం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాలకు ప్రత్యేక విశ్రాంతి గదిని ఏర్పాటు చేసే విధంగా చర్యలుతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మహాలక్ష్మి,కర్నె వెంకటమ్మ, శారదా, తిరుపతమ్మ,విజయ,అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదమే మాకు కొండంత అండ

**- తాండ అభివృద్దే మా లక్ష్యం - సర్పంచ్ నర్సింహా నాయక్ స్పష్టికరణ**
**- సర్పంచుగా ప్రమాణస్వీకారం**
**- ఉప సర్పంచ్ రఘు రాఠోడ్‌తో సహా మరో 8 మంది వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 23 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలో వాల్య నాయక్ తాండ గ్రామ పంచాయితీలో నూతన సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్ను కోవడం మీ ఆశీర్వాదమే మాకు కొండంత అండ అని,తాండ ప్రజలకు ఎల్లవేళల అండగా నిలబడతామని నూతన సర్పంచ్ నర్సింహా నాయక్ స్పష్టం చేశారు. చౌడాపూర్ మండలం వాల్య నాయక్ తాండ గ్రామంలో సర్పంచ్‌గా అధికారి రమేష్,కార్యదర్శి రాధ సోమవారం ప్రత్యేక అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా గ్రామ ఉపసర్పంచ్‌గా రఘు రాతోడ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజలు అన్ని పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహా నాయక్ మాట్లాడుతూ..సర్పంచ్‌గా ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచ్ గా తనని ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే, ఇతర అధికారుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడుచుకుంటను.

# మీ డబ్బు మీ హక్కు ద్వారా సొమ్మును తిరిగి పొందండి

**జిల్లా ఆదణపు కలెక్టర్ లింగ్యా నాయక్**







**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23(ప్రజా జ్యోతి) :** 'మీ డబ్బు – మీ హక్కు' ద్వారా క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందండి అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారము కల్లెక్టేట్ కార్యాలయ సమావేశము హాలు నందు జిల్లా లీడ్ బ్యాంక్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశములో అయన మాట్లాడుతూ బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్టాఫీసులలో క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందేందుకు ప్రభుత్వం 'మీ డబ్బు – మీ హక్కు' ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ ఖాతాలలో ఉన్న డిపాజిట్లు, భీమా సంస్థలలో మిగిలిపోయిన డబ్బులను సంబంధీకులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక లక్షా 48 వేల 511 ఖాతాలలో 30.44 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని తెలిపారు. వాటిలో నుండి ఈ ప్రోగ్రాం మొదలు పెట్టినప్పటి నుండి 184 ఖాతాలలో కోటి అరవై లక్షలు ఖాతా దారులు తిరిగి పొందారని ,ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ.ఆర్.డి.ఎ.ఐ., పి.ఎఫ్.ఆర్.డి.ఎ. డి ఎఫ్ ఎస్ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా సంస్థలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని, ప్రత్యేక శిబిరంలో ఆస్తుల క్లయిమ్ విధానంపై మార్గ నిర్దేశం ఇవ్వడం జరుగుతుందని, బ్యాంకులలో క్లయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న వారు ఉద్గం వెబ్సైట్ ద్వారా వివరాలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఎల్ డి ఎం యాదగిరి, ఆర్ బి ఐ ఏ జి ఎం చేతన్ గోరేఖర్, యుబిఐ, ఎస్ బి ఐ,తెలంగాణా గ్రామీణ బ్యాంకు, హైదరాబాద్ కో ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు , జీవిత భీమా సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చెయ్యండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి) :** డిసెంబర్ 26 నాడు జరిగే సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని షాపూర్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర కోసం 1925 డిసెంబర్ 25 నాడు కాన్పూర్ లో ఏర్పడి సంపూర్ణ స్వరాజ్యం అనే నినాదన్ని ఇచ్చిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని, స్వతంత్ర పోరాటంలో నేడు వీరులుగా చెప్పుకోనే సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్,భగతసింగ్ లాంటి వారిని విప్లవకారునిగా మార్చిన సిద్ధాంతం మార్క్సిజం అని, ప్రజలందరికి సమాన హక్కులు,దోపిడీ వ్యవస్థను ధ్వంసం చేసి సహజ వనరుల పై ప్రైవేట్ ఆధిపత్యం తొలగించి ప్రజలకు పంచాలనే ఒక గొప్ప ఆశయంతో కమ్యూనిస్టు పార్టీ తన పోరాటాలను నిర్వహిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు. ఈ దేశంలో దున్నేవానికి భూమి,అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూపోరాటం నిర్వహించి అనేక కోట్ల ఎకరాల భూమిని లక్షల కుటుంబాలకు పంపిణి చేసిన చరిత్ర కేవలం సిపిఐ కె చెందుతుందని, ఈ దేశంలో ప్రజలకు ఎన్నికల్లో డబ్బులు పంచకుండా మద్యం పంపిణి చెయ్యకుండా నిజాయితీ గా పోటీ చేస్తున్నామని అందుకే ప్రజలకు కమ్యూనిస్టులు అంటే ఇంకా గౌరవం ఉందని,అందుకే నేడు ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని కావున సిపిఐ కార్యకర్తలు ఆవిర్భవ దినోత్సవాన్ని వాడవాడల ఘనంగా నిర్వహించి ప్రజలకు మన చరిత్రను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలం కార్యదర్శి స్వామి నాయకత్వం వహించగా మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి,మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,వంశీ లు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23(ప్రజా జ్యోతి) :** 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్, కైసర్ నగర్‌లోనీ ఓం మణికంత నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ %ఇ% ట్రాన్స్ ఫార్మర్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బోరు ప్రారంభించగా, సుమారు 5 లక్షల రూపాయల సొంత నిధులతో బోరును వేయించి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. సంఘం శరణం గచ్చామి, ఐకమత్యమే మహాబల మని సంఘ సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేస్తే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణపల్లో భాగంగా నూతనంగా బోరును, ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించడం జరిగిందని, రానున్న కాలంలో నాయి బ్రాహ్మణుల సేవా సంఘం భవన నిర్మాణాన్ని పూర్తిచేసి నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఓ మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయి, ప్రధాన కార్యదర్శి బిఎస్ఆర్ వెంకటేష్ నాయి, మాజీ అధ్యక్షులు రేనయ్య నాయి, మాజీ ప్రధాన కార్యదర్శి పరమేష్ నాయి, మాజీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల క్షేత్ర సందర్శన

జగిత్యాల టౌన్,డిసెంబర్ 23,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 7 వ తరగతి విద్యార్థులు 2025 డిసెంబర్ 23 మంగళవారం రోజున జాతీయ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తాటిపెల్లి లోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు.ఈ విద్యా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడం, రైతుల కష్టపడే జీవన విధానాన్ని తెలుసుకునే అవకాశం కల్పించడం ప్రధాన లక్ష్యం అని ఉపాధ్యాయులు పిల్లలకు తెలిపారు.ఒక దేశం వెనకబడిందంటే దానికి కారణం రైతుఒక దేశం ముందుకెళ్తుందంటే దానికీ కారణం రైతుఅసలు వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉందిఅగ్రికల్చర్ అనే మాటలోనే కల్చర్ ఉ ందిప్రపంచానికి కల్చర్ ని, సాయం చేసే గుణాన్ని నేర్పిందే రైతుఅలాంటి రైతు మిత్రులందరికీ మనం రుణపడి ఉంటాము అని తెలిపారు.ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులు నాటు వేసే విధానం, భూమి సిద్ధం చేసే ప్రక్రియ, విత్తనాల ఎంపిక, పంటల సాగు పద్ధతులు, వివిధ రకాల పంటలు, పంటల కాలం, నీటి వినియోగం వంటి అనేక అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పంటను పండించేందుకు విత్తనం నాటిన దశ నుంచి కోత వరకు చేసే నిరంతర శ్రమను విద్యార్థులు ప్రత్యక్షంగా గమనించారు అలాగే మనకు రోజువారీ ఆహారం ఎలా లభిస్తుందో, రైతుల కృషి లేకుండా మన జీవితం ఎంత కష్టమవుతుందో విద్యార్థులు అర్థం చేసుకున్నారు. ప్రతి గింజ వెనుక రైతుల చెమట, త్యాగం దాగి ఉ ందనితెలుసుకుని, ఆహారాన్ని గౌరవించాలి,అవసరమైనంత మాత్రమే తీసుకోవాలి, ఆహార వృథా ను పూర్తిగా నివారించాలి అనే విలువైన సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు గ్రహించారు.ఈ క్షేత్ర సందర్శన విద్యార్థుల్లో రైతుల పట్ల గౌరవం, కృతజ్ఞతాభావం పెంచడమే కాకుండా, వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనే భావనను బలపరిచింది. అనుభవాత్మక విద్య ద్వారా విద్యార్థుల సర్వాంగ అభివృద్ధికి ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ





సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరన్ రావు మాట్లాడుతూ రైతులకు రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు రైతు రాజ్యం రావాలి రైతు రాత బాగుండాలి అన్న ,రైతు కూలి రారాజుగా ఉండాలి ఎద్దుఏడిస్తే ఎవుసం ఉండదు రైతు ఏడిస్తే రాజ్యం ఉండదు ఒక్కసారైనా గుర్తుచేసుకొనే అవకాశం వస్తుందోలేదో కానీ,రోజులో మూడుసార్లు గుర్తుచేసుకొని కృతజ్ఞత తెలుపుకోవాల్సిన వ్యక్తి అంటే అలాంటి ఒకే ఒక వ్యక్తి రైతు మాత్రమే సూర్యుడు కూడా లేవకముందే ప్రకృతి మాతను పలకరిస్తాడు.జంతువులను,పక్షులను ప్రేమిస్తాడు.ప్రకృతి కి వ్యతిరేకంగా ఏమి చేసినా విలవిలలాడతాడు అందరూ మూడుపూటలా తినాలని కోరుకుంటాడు.మన ఐదువేళ్లు నోట్లోకి పోవాలని తన పదివేళ్లుమట్టిలో ఉంచుతాడు. అందరూ కిక్కును మందులో వెతుక్కుంటే తాను మాత్రం మట్టిలో వెతుక్కుంటాడు.స్వార్థంతో కొంతమంది వ్యవసాయాన్ని చదరంగంగా మార్చినా తప్పనిసరై ఆడతానేవుంటాడు.ఓడతానే వుంటాడు.విత్తనం కొనేదగ్గరనుండి కోసినపంటను అమ్మేవరకు స్వార్థపు మనుషులు దళారులు ప్రభుత్వాలచేతుల్లోదగాపడుతూనే ఉంటాడు రైతు అయిన కానీ తిరిగి తెల్లారకముందే మట్టిపిసికే పనిలో ఉంటాడు.రెపటికోసం ఆశతో ఎదురుచూస్తుంటాడు. అలాంటి మట్టి( మంచి )మనిషి సంతోషంగా వుండాలని కోరుకుందాం.రైతు లేనిదే రాజ్యం లేదు లంచం లేనిదే రైతు లేడు రైతే రాజు అనే పదానికి అర్థం లేదు భూమిని నమ్ముకున్న అన్నదాతను మనమెప్పుడు మరవకుండా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉంది. వారికి చేయుతను అందించినప్పుడే నిజమైన న్యాయం జరిగినట్లురైతు లేనిదే రాజ్యం లేదులంచం లేనిదే రైతు లేడు.రైతే రాజు అనే పదానికి అర్థం లేదు.రైతు రాజు అన్నారురైతు లేనిదే రాజ్యం లేదు అన్నారురైతు దేశానికీవెన్నుముక అన్నారురైతే అన్నదాత అన్నారు.దేశ ప్రగతికి మూలం రైతు అన్నారు జై కిసాన్ అన్నారుకానీ ఏముంది లాభం ప్రస్తుత రైతు పరిస్థితి మరిదారుణం ప్రకృతి ప్రకోపన్ని విల విలలాడుతూ కరువు కాటకాలు కోరల్లో చిక్కుకొని అధికారుల నిర్లక్ష్యానికి గురి అవుతూఅధిక వడ్డీ రేట్లు తో సతమతమవుతూకల్తీ పురుగుల మందు నకిలీ విత్తనాలు తో పంట నష్టం పొందుతున్నరైతు కు ఆకలి మిగులుతుందిఆత్మ హత్యా శరణ్యం అయ్యింది రైతు అణా కు అయ్యిన రైతు అన్నా పంట పండించడం వదిలేయ్ లేదు మన రైతు అన్నా అందుకే మన రైతు అన్న కి పాధభి వందనాలు జై కిసాన్, జై రైతు అన్న రైతు రాజ్యం లో మనం ఉన్నామో లేదో మీరే చెప్పండి.పంటల ధరలు ఆకాశాన్ని అంటినప్పుడు ప్రభుత్వం ధరలు తగ్గించి ప్రజలకు ఇస్తుంది.మరి అలాగే ధరలు పతనం అయితే రైతులను పలకరించే నాథులే లేరు.పైగా అన్ని రాజకీయ పార్టీలు రైతు రాజ్యాలు మాదంటే మాది అని చెప్పుకుంటాయి.ఇప్పటికే మన దేశంలో పంటలు పండించే రైతుల కొరత తీవ్రంగా ఉంది..ఆకలేస్తే అన్నమే తింటాం.రాజకీయాలను కాదు.అందుకే రైతును కాపాడుకోవాల్సిన భాద్యత మన అందరిపై ఉంది.జై కిసాన్..జై కిసాన్..జై కిసాన్.సినిమాలలో రైతుల కష్టాలను చూసి బాధపడడం మానేయండి మన రైతుల మనమే కాపాడుకోవాలి రైతు లేకపోతే రాజ్యం లేదు అనే వాస్తవాన్ని అందరికీ తెలియజేయాల్సిందిగ మనవి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు , శ్రీధర్ రావు, మౌనిక, అజిత, తాటిపెల్లి మాజీ ఎంపీటీసీ పూదరి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 23,ప్రజాజ్యోతి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస లో మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్)



కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అంతకుముందు మాజీ ప్రధాని చరణ్ సింగ్ చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హరీష్ కుమార్ శర్మ, డీన్ భారతి, భాస్కర్ పోలాస సర్పంచ్ శంకరయ్య,మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి మహేశ్వర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, కట్ట రాజేందర్ సురేందర్ నాయక్, చిర్ర నరేష్, ములసపు మహేష్ ,దమ్మ సురేందర్ రెడ్డి, దనేశ్వర్ రావు,రాజేశ్వర్ రెడ్డి రాజీరెడ్డి మహేష్,హరీష్,గంగారెడ్డి, రామ్ రెడ్డి, మల్లేశం,శాస్త్ర వేత్తలు విద్యార్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించాలి

### -ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి

బుగ్గారం డిసెంబర్ 23(ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ ఎల్ ఎస్) లో భాగంగా మూడవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ , గణితంలో సామర్థ్యాలు పరీక్షించనున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఐటమ్ బ్యాంక్ కచ్చితంగా ఉండాలన్నారు. దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 26న మూడవ తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈలోపు పాఠశాలల్లో విద్యార్థులకు మూడు మాక్ టెస్ట్ లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, సి ఆర్ పి పురుషోత్తం, ఆర్పీలు రాజేష్, తిరుపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో దురుసు ప్రవర్తన

### - నలుగురిపై కేసు నమోదు

కోరుట్ల, డిసెంబర్ 23 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని పెద్ద గుండు సమీప గ్రౌండ్‌లో ఈ రోజు సాయంత్రం మద్యం సేవించిన నలుగురు వ్యక్తులు భార్యాభర్తలపై దురుసుగా ప్రవర్తించిన ఘటన చోటుచేసుకుంది. భార్యను వేధిస్తున్న సమయంలో అడ్డుగా వచ్చిన భర్తపై వారు దాడి చేసినట్లు సమాచారం.ఈ ఘటనకు సంబంధించి బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## బాధిత కుటుంబాల కు పరామర్శ

కోరుట్ల, డిసెంబర్ 23 ప్రజాజ్యోతి కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి నర్సు, జోగినపల్లి గ్రామంలో దివంగత ఎంపీటీసీ సభ్యుడు బద్దం నాగేశ్వర్ రెడ్డి తల్లి బద్దం లక్ష్మి, మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన కాగు రాజ మల్లయ్య తల్లి



మృతికి సంబంధించి ఆయా కుటుంబాలను కలిసి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి అంతడుపుల పుష్పలత నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, గుండంపల్లి సర్పంచ్ శ్రీమతి దప్పుల పద్మ నరసయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్న కూతురులు సరిగా చూడటం లేదు అని వృద్ధ తల్లిదండ్రులు ఆర్డీవోకు ఫిర్యాదు

జగిత్యాల టౌన్,డిసెంబర్ 23,ప్రజాజ్యోతి తమ ముగ్గురు కన్న కూతుర్లు పోషించడం లేదని,పైగా ఆస్తులు తమ పేరిట చేయాలని ముగ్గురు కూతుర్లువృద్ధులమైనతనను,పక్షవాతం తో బాదపడుతున్న తండ్రిని వేధింపులకు గురిచేస్తున్నారని జగిత్యాల పట్టణంకు చెందిన గుండ మల్లీశ్వరి (66)ఆర్డీవో కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసింది.22 డిసెంబర్ 2025 మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో విలేకరులకు తన గోడు వినిపించింది.జగిత్యాల పట్టణ మిషన్ కంపౌండ్ ప్రాంతానికి చెందిన గుండ మల్లీశ్వరి ,బోల్ల శంకర్ దంపతులకు 4గురు కూతుర్లు ఉండగా పెద్ద కూతురు మాత్రమే తమ బాగోగులు చూసుకుంటున్నదని,మిగితా ముగ్గురు కూతుర్లు,అల్లుళ్ల తమ సంరక్షణ చూడక పోగా పక్షవాతంతో తీవ్ర అనారోగ్యంతో ఉ న్న తండ్రిని,తల్లి నైన తనను తమ పేరిట ఉన్న ఆస్తులను వారి పేరిట చేయాలని వేధింపులకు గురిచేస్తున్నారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఆ వృద్ధురాలు చేసిన



ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ,పోషణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో ఏ.ఓ.రవి కాంత్ తెలిపారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను విస్మరిస్తే వారి పిల్లలకు 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలుందన్నారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ కాన్సిలియేషన్ ప్రతినిధులు పి.సి.హన్మంతర రెడ్డి,వి.ప్రకాష్ రావు,నాయిని సంజీవ రావు తదితరులున్నారు.

## పట్టణాన్ని ఆధునికంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించే చర్యలు ప్రారంభమయ్యాయి. పట్టణ సుందరీకరణలో భాగంగా రూ.6 కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, ఐలాండ్స్ ఏర్పాటు ఐలాండ్స్ నిర్మాణం చేపడతామని వివరించారు.

గత తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సుల్తానాబాద్ అభివృద్ధి పక్కన పడిపోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయాంలో కీలక కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల మండలానికి తెలిపారు. ఏడాది కాలంలో ఈ పనులన్నీ పూర్తయితే సుల్తానాబాద్‌లో 90 శాతం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

త్రాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్%-%2.0 పథకం కింద రూ.14%-%15 కోట్లతో భారీ వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్‌లైన్ పనులు



చేపడుతున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుంచి తహసిల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు నిర్మించనున్న నూతన రహదారి పనులను ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నామని చెప్పారు. అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాలయ కూడలి వద్ద రూ.50 లక్షల వ్యయంతో సెంట్రల్ ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, అనంతరం నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గీట్ల ముకుందరెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసి కార్యాలయాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

భవిష్యత్తులో సుల్తానాబాద్ పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే పాత జెండా చౌరస్తా నుంచి సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలి ఉన్న పోలీస్ స్టేషన్ ప్రాంతం, హజారుద్దీన్ ఆసుపత్రి పరిసరాలు, వడ్డెర కాలనీ, మేరావాడతో పాటు పలు కాలనీల్లో రోడ్డు పనులు పూర్తిచేస్తామని చెప్పారు. అలాగే సుద్దాల, రేగడి మదిగుంట, మియాపూర్ తదితర గ్రామాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి కూడా చేపడతామని జరుగుతున్నాయని చెప్పారు. త్వరలోనే పట్టణంలో త్రాగునీటి ఇబ్బందులు తీరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణకు సహకరించి ఇళ్లు కోల్పోయిన ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, వుస్తేం గణేష్, మహమ్మద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, టీకే ప్రభాకర్, ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

చొప్పదండి, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ చొప్పదండి మండల అధ్యక్షులుగా ముల్కల ఎల్లయ్య, ఎస్జీటీ (పిఎస్ అర్నకొండ),ప్రధాన కార్యదర్శిగా ఇ.భబిత, ఎస్ఏ తెలుగు (గర్ల్స్ చొప్పదండి), ఉపాధ్యక్షులుగా పి.శ్రీధర్, ఎస్ఏ మ్యాథ్స్ (గర్ల్స్





చొప్పదండి),కోశాధికారిగా ఈ.సుప్రజ, ఎల్పీ తెలుగు(గర్ల్స్ చొప్పదండి),ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఆర్.సంగీత, కేజీబీవీ చొప్పదండి ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రకటించారు.అనంతరం కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఎ లను వెంటనే ప్రకటించాలని,పిఆర్సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వేములవాడ భగవంతరావులో కొప్పుల దేవయ్య, అంజయ్య, తల్లి మృతిచెందినది తెలిసి వెళ్లి పరామర్శించిన ప్రభుత్వవిప్.

వేములవాడ డిసెంబర్, 23:ప్రజ జ్యోతి. వేములవాడ పట్టణానికి చెందిన కొప్పులదేవయ్య,అంజయ్య తల్లి అనారోగ్యంతో మృతిచెందగా కొప్పుల పోచవ్వ కుటుంబమును ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



మంగళవారంరోజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు నామాల లక్ష్మీరాజం, కోయినేని బాలయ్య, ముప్పిడి శ్రీధర్, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## హంసిణి,ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్‌లో మూవీ షో

వేములవాడ, డిసెంబర్, 23: ప్రజాజ్యోతి. హంసిణి మరియు ధార్మికలిటిల్ జీనియస్ స్కూల్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మూవీషోను ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమన్ని రెండు రోజుల పాటు, సోమవారం మరియు మంగళవారం స్కూల్ క్యాంపస్‌లోని సెమినార్ హాల్‌లో అన్ని సౌకర్యాలతో పిల్లలందరికీ మహావతార్ నరసింహ,సినిమా ప్రదర్శించారు

ఈ మూవీ షోను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా



తిలకించారు. సినిమా వీక్షణతో పిల్లలు మానసికంగా రిలాక్స్ అయ్యారని స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ తెలిపారు. పిల్లల కోసం ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా వారి మీద ఉన్న ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా చదువుపై మరింత శ్రద్ధ పెడతారని ఆయన అన్నారు.ప్రతిరోజూ పిల్లలకు అన్ని విషయాల్లో ఉత్తమమైనవి అందించాలనే తపనతో స్కూల్ యాజమాన్యం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నిరసన



పాల్వంచ(ప్రజా జ్యోతి),డిసెంబర్ 23(ప్రజా జ్యోతి): నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా,కెటీపీఎస్ టీజీసీఐఈఏ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కెటీపీఎస్ యాప్ అంబేద్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ రంగ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రాంచి కార్యదర్శి సి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన న్యూక్లియర్ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్లును ఉపసంహరించుకోవాలని,విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలను తక్షణమే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరిస్తే ఉద్యోగులు, వినియోగదారులు తీవ్రంగా నష్టపోతారని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ నాయకులు బ్రహ్మజి, యాస్మిన్, మహేష్, రాధాకృష్ణ, గిరిధర్, వెంకటేశ్వర్లు, రవీందర్, నాగేశ్వర రావు, జయబాస్కర్, అఖిరేష్, శ్రీపాక్, యాకూబ్ సయ్యద్, పావని తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ అందించడం అభినందనీయం

- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు భేష్
- ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి విజయవంతంగా
ఆపరేషన్ చేసి సర్కార్ వైద్యంపై నమ్మకం కలిగించారు
- కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు







కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి ఆశే లేని చోట ఆయువు పోసి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన డీసీ హెచ్ఎస్ డా. జి. రవిబాబు, వైద్యబృందం సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ ఈనెల 9న పశ్చిమ బెంగాల్కి చెందిన బిశాల్ తమంగ్ (35) గొంతుకోసుకుని ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడునీ వెంటనే స్పందించిన డా. రవి బాబు, వైద్య బృందం డా. రాంప్రసాద్, డా. సోమరాజు దొర, ఈ ఎన్ టి వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్వంచ సామాజికాసుపత్రిలో రెండు గంటలు శ్రమించి శస్త్రచికిత్స చేసి అతనికి ప్రాణం పోశారని తలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాత్రమే జరిగే ఆపరేషన్ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దిగ్వి జయంగా పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోచాహించాల్సిందేనని, తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన శస్త్రచికిత్సతో సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని అన్నారు.

# భద్రాచలం పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి

- సర్పంచ్ పూణెం కృష్ణను అభినందించిన షేక్ అజీమ్



భద్రాచలం టౌన్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి) పుష్కరకాలం తర్వాత ఏర్పడ్డ పాలకమండలి రాజకీయాలకు అతీతంగా భద్రాచలం పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని రోటరీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ కోరారు. మంగళవారం భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణేం కృష్ణ దొరను షేక్ అజీమ్ బృందం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ 20 మంది పాలక సభ్యులను కలుపుకొని భద్రాచలం అభివృద్ధికి సర్పంచి కృషి చేయాలని కోరారు. గతంలో వార్డ్ నెంబర్ గా పనిచేసిన అనుభవం ఉన్న పుణ్యం కృష్ణ సర్పంచిగా గెలవటం ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరమని అజీమ్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 20 వార్డులు పరిధిలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని నివాస ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టి దోమల నుండి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు మెడికల్ షాప్ అధినేత సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శం

- క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్



భద్రాచలం టౌన్, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి) భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ మాట్లాడుతూ యేసుప్రభు చూపిన ప్రేమ, దయా,కరుణ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దైవచింతనతో ఇతరులకు చేయూతనివ్వడమే యేసుక్రీస్తు బోధనల పరమార్థం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంటా క్లాస్, దేవదూతల వంటి వివిధ వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ .హేమ శిల్ప అధ్యాపక,అధ్యాపకేతర బృందం తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్







కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.ఏరు రివర్ ఫెస్టివల్లో భాగంగా మంగళవారం ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామం నుండి మొతలగూడెం వరకు కిన్నెరసాని రివర్ వాక్ కార్యక్రమాన్ని విజజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ రివర్ వాక్లో యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని, కిన్నెరసాని నది పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, నదుల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, యువతతో కలిసి రివర్ వాక్లో పాల్గొని వారితో మమేకమయ్యారు. నది తీర ప్రాంతాల వెంట సాగిన ఈ వాక్ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలు, కిన్నెరసాని నది పరిసర ప్రాంతాల సహజ సంపద, అదేవిధంగా జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను యువతకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతాలు, నదులు, జలపాతాలు, ప్రకృతి వనరులు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలను యువతకు వివరిస్తూ రివర్ వాక్ కార్యక్రమం ముందుకు సాగింది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కిన్నెరసాని నది జిల్లా జీవనాధారంగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నది చుట్టూ ఉన్న పచ్చని అడవులు, సహజ వనరులు, జీవ వైవిధ్యం భవిష్యత్ తరాలకు కాపాడాల్సిన అమూల్యమైన సంపద అని తెలిపారు. ఈ ప్రకృతి సౌందర్యాన్ని సంరక్షించుకుంటూనే దేశ విదేశాలకు పరిచయం చేస్తే జిల్లాలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఏరు రివర్ ఫెస్టివల్ ప్రధాన లక్ష్యం జిల్లాలోని నదుల, పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రవాణా, స్థానిక ఉత్పత్తుల విక్రయాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు.యువత సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా కిన్నెరసాని నది ప్రకృతి అందాలు, జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫోటోగ్రఫీ, వీడియోలు, డాక్యుమెంటరీలు, రీల్స్, బ్లాగుల ద్వారా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో నదులను కాలుష్య రహితంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, స్థానిక అల్లపల్లి మండల ఎంపీడీవో శ్రీను, తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓ సంతా రావు, కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ చిన్న పాపయ్య, పంచాయతే సెక్రెటరీ వరుణ్, టి ఎన్జీవోస్ ఉద్యోగ సంఘాల నాయకులు భార్గవ్ చైతన్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్, నాగేంద్ర, ఆర్చెరీ కోచ్ కల్యాణ్, సైకిలింగ్ నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్, టైక్వాండో రమేశ్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్థానిక యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శేఖరం బంజర్ యూపీహెచ్సీ మంచి కంటినగర్ను సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ

- ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలి
- డిఎం అండ్ హెచ్ ఓ తుకారం రాథోడ్





కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మంగళవారం శేఖరం బంజర యుపిహెచ్సి పరిధిలోని మంచి కంటినగర్ ను మంగళవారం సందర్శించారు, కుష్టు వ్యాధుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా మంచి కంటి నగర్ నందు జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు అదేవిధంగా యూపీహెచ్సీని ఆకస్మిక తనిఖీని నిర్వహించి రికార్డులను తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని , పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో యుపిఎస్సి వైద్యాధికారి డిపిఎంవో మోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుండాల సీఐ పనితీరు భేష్

- నిబద్ధత, న్యాయవ్యవస్థపై పరితపించే అధికారి
- అంకితభావంతో పనిచేయడమే ఆయన బ్రాండ్
- గుండాల సిఐని ప్రశంసించిన జిల్లా ఎస్పీ




గుండాల, డిసెంబర్ 23, ప్రజాజ్యోతి: విధుల పట్ల నిబద్ధతతో న్యాయవ్యవస్థపై నిత్యం పరితపించే గుండాల సీఐ రవీందర్ పనితీరు భేష్ అని జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ప్రశంసించారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గుండాల పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కేసులో నేర పరిశోధనలో అత్యంత నైపుణ్యం, కట్టుదిట్టమైన పరిశీలన, వృత్తిపరమైన అంకితభవంతో గుండాల సీఐ రవీందర్ సమగ్రంగా దర్యాప్తు నిర్వహించారని కొనియాడారు. గుండాల సీఐ చేసిన లోతైన ఇన్వెస్టిగేషన్ ఫలితంగా నేరానికి పాల్పడిన నేరస్థుడికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 7వేల జరిమానా విధించారని తెలిపారు. ఈ విశేషమైన విజయం ద్వారా చట్టం అమలులో పోలీస్ శాఖ నిబద్ధత, న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి గుండాల సీఐ మాదిరిగా కేసుల పరిశోధనలో చాకచక్యంగా, అంకిత భావంతో టెక్నాలజీకి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు.

# సమస్యల పరిష్కారానికై ఆశా వర్కర్స్ వినతి పత్రం



కారేపల్లి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి: పెండింగ్లో ఉన్న లెప్రసీ,పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు, ఫిక్స్డ్ వేతనం రూ 18,000లు నిర్ణయించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం సింగరేణి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ డిసెంబర్ నెల లో నిర్వహించిన లెప్రసీ సర్వేకు అదనపు డబ్బులు, గతంలో 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఏరియర్స్ , గతంలో నిర్వహించిన లెప్రసి సర్వేల పెండింగ్ బిల్లులు, ఎలక్షన్ డ్యూటీ లో డబ్బులు, గత ప్రభుత్వ అయా ములో సమ్మె నిర్వహించిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి, పిఎఫ్, ఈఎస్ఐ అసౌకర్యాలను కల్పించాలి, 18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ,బి దేవి,L గమిలి,V నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏసు బోధనలు ప్రతిఒక్కరు ఆచరించాలి



కారేపల్లి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి : ప్రభు యేసు అందరివాడని యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలని ఏజీ సీఎం చర్చ్ పాస్టర్ ఎం. ఏలియా అన్నారు. సింగరేణి మండల పరిధిలోని చింతలపాడు చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి ప్రేమ విందు చేశారు .అనంతరం ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం ఈ విశ్వానికి శాంతి మార్గమని శత్రువుని సైతం ప్రేమించమని చెప్పిన యేసు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించారని. కుల మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ కిస్మస్ అని. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా చేసుకునే ఈ పండుగ ప్రేమా, శాంతి,సోదర భావం పెంపొందేలా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచం లోని క్రైస్తవులందరూ క్రిస్మస్ కోసంఎదురుచూస్తున్న రోజులివి తిని ఆరాధించడమే క్రిస్మస్ బైబిల్ ప్రకారం విశ్వంలో మొదటి జన్మించినది. కాంతి ఆ కాంతిని నేనే అని క్రీస్తు ప్రకటించాడని తెలిపారు. మనిషిని మనిషి ప్రేమించాలి కరుణతో ప్రవర్తించాలని త్యాగబుద్ధితో నడవాలని మానవతతో మెలగాలని ఆయన ప్రబోధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ వెస్లీ సత్యపాల్, థామస్,సైమన్, బెన్నీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

సాంస్కృతిక వేషధారణతో చిన్నారులు







రఘునాథపాలెం ప్రజా జ్యోతి రఘునాధపాలెం మండలం వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పాపటపల్లి గ్రామంలో సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సిస్టర్ రీనా, ఫాదర్ సుధాకర్, ఉపాధ్యాయులు జ్యోతి వెలిగించి వేడుకలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.చిన్నారులు సెమీ క్రిస్మస్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాత వేషధారణతో విద్యార్థి అందరిని ఆకట్టకున్నాడు. వేడుకల్లో పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్,కోకో వివిధ ఆటలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులుఅనంతరం విద్యార్థులను అభినందించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నాగరాజు, విద్యార్థిని తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుని పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి



కారేపల్లి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ డ్యూటీ లో మంగళవారం పనిచేస్తున్న బచ్చల దశరథ పై దాడి చేసిన అతనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కే హుస్సేన్, సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ విషయమై కారేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, ఎంపీఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీతారాంపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒక అభ్యర్థికి బచ్చల దశరథ ఓటు వేయలేదని దానితోపాటు ఊరిలో ఎవ్వరు ఓటు వేయకపోవడానికి కారణం నీవేనని ఆరోపిస్తూ దశరథ పై దాడి చేయడం దుర్మార్గమని, గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రామపంచాయతీ కార్మికులకు ఏమి సంబంధం లేదు. ఎన్నికల నిర్వహణలో పనిచేయడమే, వారికి ఇచ్చిన బాధ్యతను నెరవేర్చటమే గ్రామపంచాయతీ కార్మికుల విధి అని అన్నారు. అలాంటి వారిపై దాడి చేయడం పై అధికారులు వెంటనే స్పందించి సదరు వ్యక్తిపై చట్టపరికారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, కొమరయ్య, యూనియన్ కోశాధికారి శ్రీను, పాలిక తిరపయ్య, ఉపేందర్, మోతిలాల్, మోహన్, దశరథ కుమార్, హేమ్చంద్,చుక్క, బి. రమేష్ తదితరులతోపాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట , డిసెంబర్ 23 , (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందేలా అధికారులు, అధ్యాపకులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. మంగళవారం సమీకృత కార్యాలయాల సముదాయం లోని కానారేన్స్ హాల్‌లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలలో కళాశాల వారిగా గత సంవత్సరం ఫలితాలు, ఈ ఏడాది ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల ఫలితాలను సమీక్షించి, ఎదురవుతున్న సమస్యలపై ప్రిన్సిపల్స్‌తో వివరంగా చర్చించారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై



సమానంగా దృష్టి పెట్టేలా చేయాలని, ముఖ్యంగా కఠినమైన సబ్జెక్టులపై ప్రత్యేక ఫోకస్‌తో బోధన అందించాలని సూచించారు. బోర్డు పరీక్షల వరకు మిగిలిన సుమారు 50 రోజుల కోసం జనవరి, ఫిబ్రవరి నెలలకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి అదనపు తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు దారితీయాలని తెలిపారు. ఈ ఏడాది మంచి ఫలితాలు సాధిస్తే వచ్చే విద్యాసంవత్సరంలో కళాశాలల్లో అడ్మిషన్లు పెరుగుతాయని పేర్కొన్న కలెక్టర్, ఆ దిశగా ప్రతి ప్రిన్సిపల్, అధ్యాపకుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు నేర్పించి వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. జిల్లాలోని పలు జూనియర్ కళాశాలల్లో చేపట్టాల్సిన మేజర్, మైనర్ రిపేర్లను జనవరి 15 లోపు పూర్తి చేయాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆయా ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

సిద్ధిపేట రూరల్ , డిసెంబర్ 23 , (ప్రజాజ్యోతి): సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సిటీ పోలీస్ యాక్ట్ నిబంధనలు ఈ నెల 24 వ తేదీ ఉదయం 6 గంటల నుండి వచ్చే నెల 8 వతేదీ ఉదయం 6 గంటల వరకు అమ



లులో ఉంటాయని పోలీస్ కమిషనర్ ఎస్ ఎం విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలవ్యవధిలో కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ముందస్తుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్ ల పేరిట సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయాలని ఒత్తిడి ,బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే సౌండ్ వినియోగంపై కూడా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు . శబ్ద కాలుష్యంతో చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## అనుమతులు తప్పనిసరి

**సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** జిల్లా పరిధిలో ఆహార వ్యాపారం నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ పొందాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఆహార భద్రతా శాఖ జోనల్ అధికారి అమృత శ్రీ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరే



ట్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పై నిర్వహించిన మేళాలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఆహార భద్రతా శాఖ పనిచేస్తోందని తెలిపారు. ఈ మేళా ద్వారా ఆహార వ్యాపారుల సందేహాలను నివృత్తి చేస్తూ, లైసెన్స్ పొందేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు .

ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, సంబంధిత వెబ్ సైట్ ద్వారా వ్యాపారులు స్వయంగా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి.జయరాం , కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్-1బీ వీసా ఎంపిక ప్రక్రియలో కీలక మార్పులు

మొదటిపేజీ తరువాయి..

హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా.. ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం.. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే.. ఇకపై అధిక వేతనం కలిగిన ఉద్యోగులకు హెచ్-1బీ వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది. ఫెడరల్ నిబంధనల మార్పుల ప్రక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటిని ప్రకటిస్తారు.

# కార్యదర్శుల పనితీరుపై నేనే సమీక్షిస్తా

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించామన్నారు. కొన్ని



ప్రణాళికలు సైతం రూపొందించుకున్నట్లు తెలిపారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్ , ఇరిగేషన్ , హెల్త్ పాలసీలు లేకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడ్డాయన్నారు. ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేసి రాష్ట్రాన్ని క్యూర్ , ప్యూర్ , రేర్ గా విభజించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్పష్టమైన విధానాలతో ముందుకెళ్తున్న సందర్భంలో గొప్ప కార్యాచరణ అమలుకు అధికారుల సహకారం ఉండాలని సీఎం అన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. జనవరి 26లోగా రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను సీఎస్‌కు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంపై ఆరా తీశారు. జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో విభాగాధిపతులు పరిశీలించాలని సూచించారు. ఇక నుంచి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. జనవరి 26లోగా అద్దె భవనాల్లోని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు.

## జుబ్లాక్ పల్లిలో గొర్రెలకు నట్ట నివారణ మందులు పంపిణీ

– సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) మండలంలోని జుబ్లాక్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్ గొర్రెలకు నట్ట



నివారణ మందులు రైతుల వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, పశు ఆరోగ్యం గ్రామీణుల జీవనోపాధి కోసం ఎంతో ముఖ్యమని, వ్యాధుల నివారణకు అటువంటి కార్యక్రమాలు తరచూ చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్ల లింగస్వామి యాదవ్, వార్డ్ సభ్యులు, మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది పాల్గొని పశు సంక్షేమంపై సలహాలు ఇచ్చారు.

## కేటీఆర్, హరీష్‌లకు నోటీసులంటూ లీకులు

మొదటిపేజీ తరువాయి..

జగదీశ్‌రెడ్డి చెప్పారు. వాడు ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి రోజు నుంచి ఫోన్ ట్యాపింగ్ గురించి ఏడుస్తున్నాడని మాజీ మంత్రి విమర్శించారు. కరెంట్ గురించి ఇలాగే ఏడ్చిండని, దానికి సంబంధించిన రిపోర్టు రాగానే సిగ్గుతో మడిచి కనబడని చోట పెట్టుకున్నడని అన్నారు. 'కేసీఆర్ మల్లెపూవు లాగ ఉన్నాడురా.. కాంగ్రెస్, బీజేపీల కంటే గొప్పగా 24 గంటలు కరెంట్ ఇచ్చిండు' అని రిపోర్టులో వచ్చిందని ఆయన గుర్తుచేశారు. కాళేశ్వరం మీద కూడా రేవంత్ ఏడ్చిండని, కానీ కోర్టు దాన్ని రిపేర్ చేయిరా అని చెప్పిందని అన్నారు.

## ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్

మొదటిపేజీ తరువాయి..



పంపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆ ప్రభుత్వంలో నేను ఉన్నాను. నాకు తెలియదు కావున నేను రాయగిరి రైతులను క్షమాపణలు కోరుతున్నాను. రాయగిరి రైతులు ఇప్పటికే చాలాసార్లు భూములు ఇచ్చి ఉన్నారు. కావున అలైన్మెం ట్ మార్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా.. కేంద్రమంత్రి గడ్కరీని కలుద్దాం అని అన్నారు. పెద్దల భూములు కాపాడేందుకు చిన్న సన్నకారు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. మరోవైపు ఎయిమ్స్ లో ఎమర్జెన్సీ మెడిసిన్ దొరకే పరిస్థితి లేదన్నారు. అన్నారు. భవన నిర్మాణంలో కాంట్రాక్టర్ల అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టి సారించి ఎయిమ్స్ కాంట్రాక్టర్లు ఒత్తిడి తెచ్చిన నిర్మాణా లు పూర్తి చేయాలన్నారు.

# రాష్ట్రంలో సర్ ప్రక్రియ వేగవంతం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ సర్వే వేగవంతం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ సర్వే నిర్వహించారు. నాటి ఓటర్ల జాబితాతో పాటు 2025 జాబితాను కూడా అధికారులు బీఎల్‌వోలకు అందించారు. దీని ఆధారంగా బీఎల్‌వోలు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తారు. పాత జాబితాలోని పేరు, ప్రస్తుత జాబితాలోనూ ఉంటే మ్యాపింగ్ చేస్తూ వస్తున్నారు. వారి సంతానం వివరాలను సైతం సేకరిస్తున్నారు. సంతానం పేర్లు ఓటరు జాబితాలో ఉంటే వాటిని మ్యాపింగ్ చేస్తూ, పాత జాబితాలోని ఓటర్లు చనిపోయినా కొత్త జాబితాలో ఉంటే వారి పేర్లను తొలగిస్తున్నారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ చేపడుతున్నట్లు ప్రకటన వెలువడితే ఈ మ్యాపింగ్ ఎంతో కీలకంగా మారనుంది. ఇప్పటికే ఎస్ఐఆర్ బిహార్‌లో విజయవంతమైందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. తాజాగా రాష్ట్రంలో చేపడుతున్న మ్యాపింగ్‌లో పలుచోట్ల 2002 జాబితాలో ఉన్న ఓటర్లలో సగటున 50 శాతం కూడా స్థానికంగా ఉండటం లేదని బీఎల్‌వోల సర్వేలో వెల్లడి అవుతున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల 30 శాతానికి మించి కూడా లేనట్లు బీఎల్‌వోలు చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు, 76 రెవెన్యూ డివిజన్లు, 620 మండలాలు, 13 పురపాలిక కార్పొరేషన్లు, 129 పురపాలికలు, 10,434 రెవెన్యూ గ్రామాలు, 12,769 గ్రామ పంచాయతీల వివరాలను విభాగాల వారీగా అధికారులు గుర్తించి సమాచారం అంతా ఒక దగ్గర పెట్టుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 83.04 లక్షల కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సర్వే నిర్వహిస్తే ఈ కుటుంబాల వారీగా ఇంటింటికి వెళ్లి బీఎల్‌వోలు ఓటర్ల జాబితాపై సర్వే నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కేంద్రం గుర్తించిన మొత్తం 11 కార్డులను ప్రామాణికంగా తీసుకోనున్నారు. త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ ఇటీవల తెలిపిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతం అయింది. అయితే అక్కడ 65 లక్షల ఓట్లను సీఈసీ తొలగించింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది. ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోంది.



# అక్రమ వసలదారులకు ట్రంప్ గాలం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టిన తొలి ఆరు నెలల్లోనే 1.5లక్షల మందిని బహిష్కరించగా.. దాదాపు 13వేల మంది స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. అయితే, ఈ గణాంకాలకు సంబంధించి అధికారిక సమాచారం వెలువడలేదు. అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వందలాది మందిని అరెస్టు చేస్తోంది. అనంతరం వారిని నిర్బంధ కేంద్రాలకు తరలిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛందంగా అమెరికా వీడాలనుకునే వారికి ప్రోత్సాహకంగా వెయ్యి డాలర్లు ఇస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ఏడాది మేలో ప్రకటించింది. ఇందుకోసం కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. అటువంటి వారిని నిర్బంధించాల్సిన అవసరం లేకుండా చూస్తామని, బలవంతంగా స్వదేశానికి తరలించాల్సిన జాబితా నుంచి తొలగిస్తామని పేర్కొంది. అంతేకాదు వారిపై విధించిన జరిమానాలపైనా మినహాయింపు ఇస్తామని చెప్పింది. ప్రభుత్వం అందిస్తోన్న ఈ ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోని అక్రమ వలసదారులకు అరెస్టు, బహిష్కరణ మాత్రమే మార్గమని డీహెచ్ఎస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు అటువంటి వారికి అమెరికాకు మళ్లీ తిరిగి వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో విషాదం

### ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

వికారాబాద్,డిసెంబర్23(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోడూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక దుర్మరణం చెందింది. వివరాల్లోకి వెళ్తే.. సర్పంచ్‌ల ప్రమాణస్వీకరం సోమవారం నాడు పూర్తి కావడంతో రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పర్మిషన్ లేకున్నా డీజేతో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఆ ర్యాలీని చూస్తున్న సమయంలోనే ఏడేళ్ల చిన్నారి కుర్వా సౌజన్యపై నుంచి సర్పంచ్ కారు వెళ్లింది. కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలు కావడంతో బాలికను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. బాలిక మృతితో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త నెలకొంది. ర్యాలీలో సర్పంచ్ కారు కింద పడటంతోనే తన కూతురు మరణించిందని బాలిక తండ్రి, గ్రామస్తులు ఆరోపించారు. కానీ బాలిక కారు కింద పడలేదని సర్పంచ్ భర్త పెంటయ్య వాదించారు. దీంతో ఆస్పత్రి ముందు బాధిత కుటుంబసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడకు వచ్చిన పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపించేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967